The examinations for 'B' and 'C' certificates were conducted on 15th and 16th February '62 54 cadets appeared for 'B' and 7 for 'C'. The performance of the cadets was quite good compared with the present day standard and 90% passes in 'B' and 70% passes in 'C' are expected.

**21st Andhra Air Squadron**

The annual social service camp was attended by 39 cadets and one officer at Pendurti during May 61. The cadets worked hard and CPL. S. Venkata Rao was awarded "the best worker of the unit" certificate.

The strength of the unit increased this year to 150- Sri T. Krishna Murthy B. Sc. (Hons) of the Botany department, underwent the officers' training successfully and joined the unit in July when the training started. In spite of heavy rains the training was carried on successfully. The annual training camp was held at Jalahalli, Bangalore in Dec-Jan. 92 cadets and two officers attended the camp for two weeks. The facilities for living and training were quite good at the camp, thanks to the keen interest shown by the camp commandant. Though the weather was cold the cadets enjoyed the camp in all its activities. A number of competitions were held and our Cadets fared quite well in competition with the other senior units.

Two of our cadets W/O C. Vijaya Saradhi and W/O Bhavani Prasad were included in the Republic Day contingent which won the inter-circle Banner for the year 1961-62. We congratulate them for their part in winning the banner, which is a unique honour.

The 'B' and 'C' certificate examinations are were held on 7th and 8th Feb. 27 cadets for 'B' and 12 cadets

for 'C' appeared and 100% passes are expected.

**NCC Rifles,**

35 (A) Rifle Coy and 44 (A) Rifle Coy.

The strength of the two Rifle companies came up to 378. The parades were held during the evenings. It was quite inconvenient to the cadets,as many of the P. U. C. students had special classes in the evening. The attendance at the parades was not encouraging. Two cadets (1) U/O M Pardhasaradhi and (2) U/O Syed Syied Ahmed participated in the Advance leadership course at Mt. Abu and at Poona respectively during the summer.

The Annual Training camp was held at Marripalem during October, 1961. One officer and 24 cadets attended the camp. As it was raining, much training could not be carried out and the cadets had a taste of inclement weather. Yet they enjoyed themselves since it was their first camp. They were given range firing practice and opportunity to visit the oil refinery, shipyard etc. Sgt. G. Gangadhara Rao was awarded the "best cadet of the camp" prize. This year the certificate examinations may be conducted in March.

The combined annual College NCC Day was celebrated on Sunday the 25th Feb. Fr. Principal presided over the function and gave away the prizes. He told the cadets to take advantage of the NCC training to develop themselves into a disciplined body, and to uphold the motto of the NCC— 'Unity and Discipline'.

# Telugu and Hindi Section


భారతమాత 1

పరీక్షలొచ్చాయ్ 3

తోటమాలి 11

మహాకవిగా గురజాడ 12

శ్రద్ధాంజలి 20

ఆత్మీయత 22

తెలుగుబిడ్డ 28

ఆంధ్రదేశమునందలి ఖనిజసంపద 30

వేమన – తత్వవేత్త 34

ఏది శాశ్వతం 39

మంచుమనిషి 40

మా సోషలు సర్వీసు క్యాంపు 44

कर्मवीर 1

मुरझाया फूल 2

एक यात्रा के संस्मरण 3

ग्रामसेवा 7

प० सूर्यकान्त त्रिपाठी 'निराला' 9

राष्ट्रीय एकता 11

कवींद्र रवींद्र 13


ANDHRA LOYOLA COLLEGE LIBRARY VIJAYAWADA

# భారతమాత

వై. డబ్ల్యు. ఫ్రాన్సిస్, పి.యు.సి.

సీ. పెట్టని గోడలై – పెంపొందుచున్నట్టి
గిరిహిమములు నీదు – వరములయ్యె
రారాజులెల్లరు – రాజధానిగజేసి
రాజ్యమేలిన ఢిల్లి – పూజ్యమయ్యె
అందంబు విరజిల్లు – సుందర దృశ్యంబు
తాజమహాలు నీ – దర్పమయ్యె
రమ్యవనంబుగా – రంజిల్లు రమణీయ
కాశ్మీర మీశ్వరు – కానుకయ్యె

గీ. సర్వధరణిలో కురియని – వర్ష మలర
కురియుదారి నీ చిరపుంజి తరులొరగగ
శిల్పముల గణ్యములునుండె, బల్కనీదు
సిరికి తక్కువ యెందుండె – భరతమాత !

సీ. బుద్ధుడు జ్యోతిగ – భూతలమందెల్ల
ప్రాణహింసను మాన్ప – బూనలేదె !
పాండవ కౌరవుల్ – పాలించి రాజ్యముల్
మెఱుగును నీకెంత – మెదపలేదె !

రక్తధారలు జూచి - రయమున హృదయమున్
మార్చుకొనిన చక్ర - వర్తి లేడె!
శాంతి సమరములు - సల్పి యాంగ్లేయుల
మాతృభూమికి తాత - మలప లేదె!

గీ. సూర్య చంద్రాదులెల్ల య - దృశ్యమైన
నీదు యశము నశింపదు - పృథ్వియందు
శాస్త్ర విశ్వము నందొక - శ్లాఘ్యచరిత!
కీర్తి కెందుండె లోపము - భారతాంబ!

సీ. కావేరి పెన్న గో - దావరి నర్మద
కృష్ణ మహానదుల్ - దక్షిణమున
గంగ సింధూ నదుల్ - గండకి మరియు బ్రహ్మ
పుత్రాది నదులెల్ల - నుత్తరమున
ఉత్తరదిశ దప్ప - నుండె పయోనిధుల్
మూడుదిశల నీకు - ముచ్చటింప
వివిద మతములతో - వికసిల్లు సీమలో
కులమత భేదముల్ - తొలగిపోయె

గీ. మాదు దుర్బుద్ధి పాపముల్ - మక్కి జేసి
అవకతవకల పనయించి - యనవరతము
నీదు తనయుల రక్షింపు - నిఖిల దిశల
నాయురారోగ్య సంపద - లమరునట్లు.

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

# పరీక్షలొచ్చాయ్...

నందివాడ మాధవరావు Ist B. Sc.

పరీక్ష లొచ్చాయ్! పరీక్ష లొచ్చాయ్! పరీక్షలొచ్చాయే ఆరునొక్కరాగంలో అరుచుకుంటూ గోపాలం, శంకరం రామం గదికి వచ్చిపడ్డారు. అప్పుడే రామం పుస్తకాలు సర్దుకొని గది శుభ్రం చేసుకుంటున్నాడు. గోపాలం శంకరంల ఆగమనం, ఆ పాట అవన్నీ ఒక్కసారిగా వినేటప్పటికి రామానికి ముచ్చెమటలు పోసి కంగారు పడిపోయాడు.

'ఏమిట్రా మీ గొడవ?' అని కొంచెం కోప్పడేధోరణిలో కంగారుపడుతూ అడిగాడు. అప్పుడు వెంటనే ఒరేయ్ పరీక్షలొచ్చాయ్ రోయ్ నాయనోయ్ నిద్ర లేవరా బాబూ అంటూ చెవులు దద్దరిల్లేటట్లు సంగీతంపాడటం మొదలెట్టారు. రామం ఇదంతా విని ఏమి అర్థంకానట్లు ఆశ్చర్యార్థకం మార్కులో తెల్లమొగము వేసికొని, గుడ్లప్పజెప్పి నుంచున్నాడు. గోపాలం, శంకరం రామం దగ్గర నుంచి సమాధానము లేకపోయే టప్పటికి కొంచెము మొగాన నీళ్ళుకొట్టి కూర్చోబెట్టారు. అప్పుడు గోపాలం రామం కొంచెం వాక్‌స్థాయిని తగ్గించి, 'ఒరేయ్! నాయనా పరీక్ష లొచ్చాయ్‌రా కొంచెం వినరా బాబూ' అని కొంచెం బతిమాలి రామంచేత అలాగా అని అనిపించి యిద్దరు మిత్రులు కాస్త గాలి పీల్చుకొన్నారు. రామం యింకా బాగా తేరుకొని విషయం తెల్సుకొని కర్తవ్యం ఏమిట్రా అని క్వశ్చన్ మార్కు మొహంపెట్టాడు. అప్పుడు శంకరం గోపాలం 'ఒరేయ్ రామం, నీవే మమ్మల్ని రక్షించాలిరోయ్ బాబూ' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. 'ఒరేయ్ మేమిద్దరం క్లాసులు ఎగ్గొట్టాముకాని ప్రెజంటు

మాత్రం నీ దయవల్ల ప్రాక్సీ పల్కుతుంటేత దక్కింది లేకపోతే మూడో నాల్గో సినిమాలు మాని ఫైన్ కట్టాల్సొచ్చేది! అంటూ శంకరం ఒక అరౌన్సు సంతోషాన్ని తెచ్చిపెట్టుకున్నాడు. "ఒరేయ్ బాబూ అందువలన నీవే ఆ పుస్తకాలేమిటో చెప్పి...

ఇంతలో శంకరం అందుకొని 'పుస్తకాలు వద్దుకాని ఆ పుస్తకాలకు గైడ్లు మాత్రం ఏదన్నా వోయ్ అలా వెళ్ళి కొనుకొస్తాము' అన్నాడు. 'అవున్రా నా తెలివి మంటుగలవా యిప్పుడు టెక్స్టుపుస్తకాలు ఎందుకు, గైడ్సు కావాలి గాని' అని వాపోయాడు గోపాలం.

'ఒరేయ్ నేను మాత్రం ఆ గైళ్ళ పేర్లు మాత్రము చెప్తాను అఘోరించండి, కాని ఒరేయ్, మై డియరు ఫ్రెండ్సు అవేమిటో సరిగా గుర్తులేవురా' అని అమాయకంగా మొహం పెట్టాడు.

'అదేమిటిరా! రోజూ నువ్వు క్లాసుకెళ్ళి మాకిద్దరికి ప్రాక్సీపల్కి ఆ మాత్రము చెప్పలేవురా. ఓరి! దొంగవెధవా! అబద్ధాలాడకు ఆడపిల్లలు పుడతారు. నీవు విన్నదేదో అదే మాతో కొంచెం ఏడు' అంటూ కొంచెము చిరాగ్గా కోప్పడ్డాడు. మరీ కేకలు వేస్తే అసలు చెప్పడేమో అని గోపాలం.

'ఒరేయ్ నాయనా ముగ్గురం ఒకేరూములో రెండేళ్ళనుంచి వుంటుంన్నాం గదురా? మన ముగ్గురం ఒకటే గదురా, బాబ్బాబు చెప్పవూ ... నీకు పార్టీ చేస్తాంగా ఒక పావులా దొరికితే' అంటూ బ్రతిమాలే ధోరణిలో పడ్డాడు శంకరం.

'ఒరేయ్ బాబూ మీకొక ధర్మం చెప్తాను మీరు నన్ను విసిగించక నేను చెప్పదేంటో సరిగ్గా వినండర్రా' అంటూ చెప్ప సాగాడు ఉపన్యాస ధోరణిలో రాముం — ఒరేయ్ రోజు క్లాసులో మీ యిద్దరకు ప్రాక్సీ పలికి మన లాంగ్ ఫెలో చలపాయిగాడు లేడురా, వాణ్ణి అడ్డం పెట్టుకొని నిద్రపోయే వాణ్ణిరా, అందువలన నేనూ మీతో ఐడింటి కల్లి ఈక్వల్‌రా బాబూ...

ఈ మాటలు వినేటప్పటికి ఇద్దరు మిత్రులూ తీవ్ర ఆందోళన చెందారు.

'ఒరేయ్ భాయీ ఇలా వృధాగా కాలయాపన చేసేకంటే కర్తవ్యం ముఖ్యం గాబట్టి ...' అంటూ ముగ్గురూ మూడు వైపులకు తిరిగి తీవ్రంగా ఆలోచించడం మొదలెట్టారు.

"గోపాలం వున్నట్లుండి, 'ఒరేయ్! తట్టిందిరా ... గట్టిమైడియాయే తట్టింది' అంటూ గదంతా తిరుగుతూ మణిపురనాట్యం చేయటం మొదలెట్టేసరికి వాణ్ణి అదుపులోకి తెచ్చేసరికి మిగతా యిద్దరు మిత్రులకి నీరసం వచ్చింది.

'ఒరేయ్ ఏమిటిరా నీకు తట్టిన ఆలోచన మా చెవుల్లో కొంచెం పడేయరా బాబూ, రేపు కాఫీ ఖర్చు మేమిద్దరం కలసి భరిస్తాం' అని బ్రతిమాలాడారు.

'ఒరేయ్ వెర్రిభాయిలూ యివ్వాళనుండి మన పరీక్షలు యింకో పదిహేను రోజులున్నాయి గాబట్టి, మంచి రోజు చూచి, గైడ్సు కొనుక్కొనివచ్చి లాటరీ వేస్తాం రా మనం... అప్పుడు ఆ లాటరీలో క్వశ్చన్సు

చదవటం ఆ రోజునుండి రాత్రిళ్లు నిద్ర నివారణా ద్రావకము త్రాగి ...ప్రారంభించి ...'

'అంతే ఏమిట్రా!' అన్నారు శంకరం, రామం ఏకస్థాయిలో.

...అంతే ఒరేయ్ వెర్రివెంగళప్పలూ ... తెలీదురా మీకు...టీరా, టీ. ...' అని బిగ్గరగా అరుస్తూ ఆనందంలో రపీమని శంకరానికి ఒక మొట్టికాయ రుచి చూపించాడు. శంకరం కూడ కొంచెం బాధపడి ఆ మొట్టికాయ అప్పు కాస్తా గోపాలానికి తీర్చేసి, మళ్ళీ వినటం ప్రారంభించాడు.

'కాబట్టి మనం మాంచిరోజుచూసి, కావలసిన గైడ్సు, టీకి ప్లాస్కు, ఒక టిన్ను సిగరెట్లు ...... మొదలైన హంగామాతో సిద్ధముగా ఉండాల్రోయ్' అంటూచిన్నవార్నింగు లాంటిది ఇచ్చాడు. శంకరం గబాగబా బొమ్మల కాలండరు ఒక దానిని తెచ్చి, మంచిరోజు కోసం వెదకటం మొదలెట్టాడు. రామం, గోపాలం వాడి తెలివికి మెచ్చుకొని, మళ్ళీ పంచాంగం కేలండరుచూసి, ఆదివారం అమావాస్య రాత్రి పది గంటలకు అంతే మర్నాడుకె పరీక్షార్ధం విద్యా ప్రారంభోత్సవము జరుపటానికి నిశ్చయం చేసుకొన్నారు.

రామం, శంకరం గబాగబా గది శుభ్రం చేసి, కావలసిన సరంజామా అంతే టీకి ప్లాస్కు, గైడ్లు మొదలయినవి తెచ్చి మర్నాటి నుంచి అసలు నిద్రే ఉండదు కాబట్టి, మహా పడుకున్నా యివ్వాళ్ళ ఒక్కరోజేగా ... ...' అంటూ ముగ్గురూ దుప్పట్లుతీసి ఒళ్ళంతా ముసుగెట్టేశారు

* * *

ఇంక మర్నాడు తెల్లవారు ఝామున పెందలకడే అనగా ప్రాతఃకాల కిరణములు పడు ఎనిమిది గంటలవేళ త్రయములో జ్యేష్టుడు గోపాలం 'ఆహా యీరోజు పెందలకడే లేచాముగదా!' అనుకొని గతాన్ని సింహావలోకనం చేసుకొని మిగత ద్వయాన్ని అమాంతంగా లేపేశాడు. గబా గబా ముగ్గురు చిన్నసైజు షోకు చేసుకొని, అయ్యరు దేవాలయానికి కాఫీ తీర్థం సేవించటానికి, ఆత్రంగా బయలుదేరి వెళ్ళారు. ఇక సాయంకాల కార్యక్రమ ప్రారంభోత్సవమునకు అనగా విద్యా ప్రారంభోత్సవానికి ముగ్గురు హడా విడిగా మూడు వైపులకు నిష్క్రమించారు.

ఒక అరగంటయ్యే టప్పటికి ద్వయం పువ్వులు, కొబ్బరికాయ, ఒక సరస్వతీ ఫొటోతో రూములోకి ప్రవేశించారు. ప్రవేశానంతరం తెచ్చిన సామగ్రితో ఒక చిన్నసైజు పూజామందిరం అమర్చారు. తొందర తొందరగా శంకరం, రామం పని ముగించి, గోపాలం కోసం ఎదురుచూస్తూ నుంచున్నారు. ఎనిమిది గంటలకు భోజనాది కార్యక్రమాలు పూర్తిచేసుకొని గైళ్ళు చంకలోపెట్టుకొని యీల వేసుకొంటూ ఒక చిన్నరకం సినిమాలో హీరోగా గదిలో ప్రవేశించి, నిద్రాదేవి ఒడిలో వూగుతూవున్న మిత్రద్వయాన్ని చూచి అమాంతంగా ఆశ్చర్యపోయి ఒక్కసారి బిగ్గరగా అరునొక్క రాగంలో పరీక్షలొచ్చాయిరోయ్ బాబూ లేవండ్రా' అంటూ కేకపెట్టాడు గోపాలం. ఈ కేక వినీ వినడంతోటే శంకరం, రామం ఒక్కసారిగా లేచి, ఎవడ్రా రాస్కెల్ అంటూ యింగ్లీషులో కేకపెట్టి కొట్టేటంత పనిచేయబోయారు. కాని



DHRA LOYOLA COLLEGE LIBRARY

వచ్చిన వాడి మొహం చూసి, గోపాలం అని నిర్ధారణ చేసికొని క్షేమసమాచారం అడిగి 'ఏమిట్రా యింత పెందలాడే వచ్చావు' అని నాలుగు చివాట్లు పెట్టారు. గోపాలం తప్పు తనదవటం వల్ల ఆ నాలుగు చివాట్లు తిని, పరీక్షలకోసం విద్యాప్రారంభోత్సవానికి సరస్వతీ పూజ ప్రారంభించారు. మొదట అనగా పూజా ప్రారంభానికిముందర తలొక గ్లాసుడు నీళ్ళు పుచ్చుకొని, ముగ్గురు మూడు నిమిషాలు బాధతో ముక్కులుమూసుకొని కూర్చొని తరువాత ముగ్గురు దోసెళ్ళతో పూలు తీసి సరస్వతీదేవి పటము మీదికి విసిరారు. పుష్ప పూజానంతరం గోపాలం 'తల్లీ! నిన్నుదలంచి పుస్తకం చేతం బూనితిన్ ...' అంటూ సినిమా పాట మాదిరిగా ప్రారంభించి, రాగం సరిగా రాకపోవుటవలన పాట ఆపేసి, శంకరాన్ని పాడమని ఆజ్ఞాపించాడు. 'నిద్ర వస్తోందిరా భాయి పాడలేనురా!' అని అడగటం వలన రామం నోటిమీదుగా మొత్తానికి పాటను పూర్తిచేయించి, తరువాత కొబ్బరికాయ కొట్టి ముగ్గురూ యింత తిని సాష్టాంగ దండప్రణామాలు మొదలైనవిచేసి ఎలాగైతేనేం పూజా సమాప్తిచేసారు. రాత్రి తొమ్మిదింటికి పుస్తకాలు తలొకటి చదవడం ప్రారంభించిన అరగంటకు రామం తనుచదువుతున్నానుగదా అని ఆలా కళ్లువిప్పి చుట్టూ పరికించి చూశాడు. శంకరం, గోపాలం ఒకరిమీద మరొకరు పందాలు వేసుకొని నిద్రాదేవి ఒడిలో ఆనంద సౌధాలను నిర్మించుకుంటున్నారు. రామంఅలా బాధగా లేచి, శంకరాన్ని, గోపాలాన్ని వాళ్ళ ఆనందాలకు అడ్డు తగిలాడు. ముగ్గురూ కలసి జరిగిన విఘాతాన్ని తెలిసుకొని, కాసేపు బాధ చెంది, టీనీళ్ళు లేనిదే చదవలేమని నిశ్చయించి, ఫ్లాస్కులోని టీని ముగ్గురూ గడగడా త్రాగేశారు. టీ త్రాగంగానే చదువుతే నిద్రొస్తుందని ఒకగంట తిరగటానికి నిశ్చయించి, సినిమా హాళ్ళను ఒకక్కదాని క్షేమసమాచారాలు తెలిసికొని పదకొండింటికి తమ గదికి కాళ్ళీడ్చుకుంటూ మూడు శాల్తీలు చేరాయి. ముగ్గురు మూడు ఇంగ్లీషు పుస్తకాలు తీసి చదవనారంభించారు. అయిదు నిమిషాలన్నా కాకముందే 'ఒరేయి భాయిలూ మొదట మాతృభాష తెలుగు ప్రారంభించుదామని అనటంతోటే అవునని ముగ్గురు తెలుగు పుస్తకాలు తీసి ఏ ఏ పాఠాలు చదువుదామా అని ఒకపావుగంటలో నిర్ణయించి, చదవనారంభించారు. ఒక్క పావుగంట అయ్యాక పన్నెండు గంటలు కొట్టేటప్పటికి 'ఒరేయ్! మనము ఈరోజే చదువు ప్రారంభించాము కాబట్టి ... మనకి నిద్రవస్తోంది గాబట్టి ... రేపు ఇంకా ఎక్కువసేపుచదువవచ్చుగాబట్టి ...'అనిఇంకా ఏదో రామం చెప్పబోతూవుండగా, గోపాలం అందుకొని 'కాబట్టి మనం తొందరగా పడుకుందాం ...!" అని పూరించేసరికి, ముగ్గురు ఈ నిర్ణయంతో ఏకీభవించి లైట్ ఆర్పేసి నిద్రాదేవిని ఆహ్వానించారు.

* * *

ఇక లేచారు మర్నాడు తొమ్మిది గంటలయ్యేటప్పటికి గోపాలం కళ్ళు తెరచి, తృప్తిగా నవ్వుతూ సంతోషించాడు. రామం, శంకరం ఒక్కసారిగా ఏడునొక్క రాగం ఆది తాళంలో ఆవులించి, జరిగినదానికి ఏడవబోయి గతించిన రాత్రి కొంచెము సేపయినా చదివాముగదా అని సంతోషంతో ఆనంద భైరవిరాగంలో నవ్వేశారు.



ANDHRA LOYOLA COLLEGE LIBRARY

ఇంక ఆరాత్రి పుస్తకాలు తీశారు పెందల కడే పదింటికి అంతే బాగా చదివేవాళ్ళు మొదలెట్టే టైమన్నమాట. ఒక పావుగంట చదివి నిద్రాదేవి ఆహ్వానాన్ని నిరాకరించటం కోసం అలా వెళ్ళి టీ త్రాగివచ్చి మళ్ళీ చదువు మొదలెట్టారు. గోపాలం అలా పుస్తకంలో పేజీలు తిరగేస్తున్నాడు. రామం పుస్తకం చేతితో పెట్టుకొని దోమలతో రణరంగంలో దూకి యుద్ధంలో లీనమైపోయాడు. ఇక శంకరం పైకి అంతే క్యాలండర్లతీరు ఆకారాలు, ఆ రంగులు మొదలైన వాటిని ఏక దీక్షతో చూస్తూ పుస్తకంలోని పేజీలు తిప్పేస్తున్నాడు.ఇది ఇలా వుండగా గోపాలంఒక్కసారి 'హై' అని కేకపెట్టి ఆనంద భైరవిలో నవ్వేటప్పటికి శంకరం, రామంలు ఒక్కసారి కంగారుపడి ఆంజనేయుని కేలండరుకు దణ్ణం పెట్టి ఒకళ్ళవీపు ఒకళ్ళు చరుచుకొని, 'ఏం జరిగిందిరా బాబూ' అని బ్రతిమాలటం మొదలెట్టారు. గోపాలం అప్పుడు సంతోషంతో వుక్కిరి బిక్కిరై అరేయ్ పుస్తకంలోని ఇంపార్టెంటు క్వశ్చన్లు అన్నీ చదివేశానురా అని మళ్ళీ సంతోషాన్ని తెచ్చిపెట్టుకున్నాడు. అప్పుడు రామం, శంకరాలు 'ఒరేయి ఆ క్వశ్చన్లు మళ్ళీ మేమేం చదువుతాంగాని. బాబ్బాబూ ... ఆ ... ఆన్సర్లుకాస్త టూకీగా చెప్పేయరా! అని వేడుకొన్నారు. అప్పుడు గోపాలం క్రొత్త సినిమాలో పాత హీరో మొఖంపెట్టి, 'ఒరేయి, మై డియర్ ఫ్రెండ్సు నేను ఆన్సర్లంటే చదివానుగాని, వాటిని అర్ధంచేసుకుంటు ఎవడు చదివాడ్రా ... ఏది ఏమైనప్పటికి మనం పూర్తిచేశేసాం ...అంటూ నవ్వేశాడు. అప్పుడు మిగత మిత్రద్వయం ఏడవబోయి చేసేదిలేక లేనినవ్వు తెచ్చిపెట్టుకున్నారు. ఇదిచూసి గోపాలం వాళ్ళ నవ్వుకి చిన్న ఆనకట్టులాగ అడ్డుపడి 'ఒరేయ్ యిహ మనం చదవలేమురా ...ఎందుకంటే మనము మూడురోజులకొకసారి ఒక్క పిక్చరైనా కనీసం చూస్తూవుంటాము కనుక నిన్నవెళ్ళ వలసినరోజు, కాని నిన్నవెళ్ళలేదు. అందువలన మన బుఱ్ఱ చెప్పినమాట వింటంలేదు కాబట్టి యిప్పుడు తొమ్మిదయింది కాబట్టి రెండో ఆటకువెళ్ళివచ్చి చదివేద్దాం అన్నాడు. రామం, శంకరం, తీవ్రంగా ఆలోచించి, ఒరేయ్ మనకూ అర్ధం కావటంలేదు కాబట్టి సినిమాకు వెళ్ళొచ్చి తెల్లవారు ఝామున లేచి చదివి పారేద్దామనుకొని గోపాలం ఐడియాలో అమాంతం అందరూ ఏకీభవించటంవలన ముగ్గురు సినిమాకు బయలుదేరారు.

సినిమానుంచివచ్చి పుస్తకాలు తీశారు. రామం, శంకరం, పుస్తకాలు చేతులో పెట్టుకొని, హీరో క్యారక్టరు గురించి చర్చించడం మొదలెట్టి పుస్తకాలు అవతల పారేసి నిద్రకాగలేకపోయారు. ఇహ గోపాలం పుస్తకం చేతిలోపెట్టుకొని సినిమాపాట పణితి నేర్చుకోవడంలో ఆసక్తుడైపోయి యిద్దరు మిత్రులతో పాటు నిద్రలో నిమగ్నుడయ్యాడు.

* * *

అబ్బ ఇంక కొద్దిరోజుల్లోనే పరీక్షలు అంటూ పుస్తకము చేతులలో పెట్టుకొని దోమల సంహారాన్నిచేస్తూ నసిగాడు శంకరం. అప్పుడు గోపాలం ఒకటి, రెండు, మూడు, అని వ్రేళ్ళను లెక్కించి, అమ్మనాయనోయ్... ఇంక మూడ్రోజులలోనే రోయ్ పరీక్షలు ... చచ్చాం రోయ్ ...' అని ఆముదం తాగిన

వాడిలాగా మొహం పెట్టేశాడు. 'ఒరేయ్! మనకు ఆ అధర్వ పేర్లే సరిగా తెలియవు ప్రశ్నకు జవాబులు ఎట్లారా వ్రాసేది.' అని అకస్మాత్తుగా వాపోయాడుశంకరం. గోపాలం పరీక్షలు ఎలా వ్రాయటమా అని ఆలోచనలో పడ్డాడు. ఈ యిద్దరి మిత్రులనుచూచి, రామం తన సంగతేమిటని విచారసాగరంలో మునిగి పోసాగాడు. అప్పుడు గోపాలం వున్నట్టుండి 'ఒరేయ్! తట్టిందిరా, మాంచి ఆలోచనే తట్టింది' అంటూ భరతనాట్యం ప్రారంభించాడు. ఒరేయ్ చెప్పరా నాన్నా మాకు ఎం.వో. రాగానే ఏ డిన్నరో చేస్తాం చెప్పరా బాబూ అని బ్రతిమిలాడి భరతనాట్యం ఆపుచేయించేటప్పటికి మిత్రద్వయానికి ముచ్చెమటలు పోసి స్నానం చేసినంతపని అయింది. అప్పుడు గోపాలం కాసిని మంచినీళ్ళు త్రాగి 'ఓరేయ్ మనం కొన్ని కొశ్చెన్సు చెప్తాం బట్టీపట్టండి. అన్నీ చదవక్కర్లేదు' అన్నాడు గోపాలం ఏదో గొప్ప ప్రాబ్లం సాల్వుచేసిన ప్రొఫెసరులాగా. 'ఓరేయ్, ఏడవలేకపోయావురా, ఈకొశ్చెన్సు రాకపోతే తప్పి కూర్చోవాలిరా.... నీ బోడి ఐడియా పాడుగాను, ఇంక నీ ఐడియాలు ఏమీ మాతో చెప్పకురా బాబూ నీకో పుణ్యం ఉంటుంది' అంటూ గోపాలంమీద విరచుకపడ్డారు మిత్రద్వయం. 'ఓరేయి, ఆ కొశ్చెన్లు నేను చెప్పేవి కాదురా బాబూ. అలా చెప్పటానికైనా నేనేమైనా జ్యోతిష్కుడినా........ కాబట్టి మనము అంటే మన ముగ్గురమూ ఆ రోడ్డుమీద ఉన్నాడే ఒక చిలకను పెట్టుకొని జ్యోతిష్యం చెబుతూవుంటాడు...వాడి దగ్గరకు వెళ్ళి చీట్లమీద కొన్ని ముఖ్యమైన కొశ్చెన్సు వ్రాసి వాడిచిలకచేత తీయిస్తాం. ఆ కొశ్చెన్సు మాత్రమే బాగా చదువుదాం. అప్పుడు అన్నీ చదవకుండా కొంతబాధ తప్పుతుంది అన్నాడు గోపాలం. 'అంటే లాటరీ కాదుగదా!....' అన్నాడు రామం ఆశ్చర్యార్థకం మార్కులా మొహంపెట్టి. 'అదేరా మొహం అదే లాటరీ అన్నమాట అన్నాడు గోపాలం. ముగ్గురు మిత్రులు సమయానికి సరియైన ఐడియా తట్టి నందుకుగోపాలాన్ని అభినందించి, అమాంతంగా సంతోషించుదామనుకొని బిగ్గరగా నవ్వేసి, భోజనానికి నిష్క్రమించారు.

* * *

'ఒరేయ్ యింకొక్క రోజురా బ్రదర్స్ చదవండిరా బాగా చదవండి రా మన లాటరీ కొశ్చెన్సు' అన్నాడు గోపాలం.

'ఒరేయ్ తెల్లవార్లూ చదువుదాం రా' అన్నాడు రామం.

'ఒరేయ్, నాకు కొంచెము భయంగా వుందిరా ...తీరా చేస్తే మన లాటరీ కొశ్చెన్సు వస్తాయో రావో అని...' అని కొంచెము భయాన్ని వెల్లడిచేసాడు శంకరం వస్తున్న కంటినీళ్ళను చేతురుమాలతో అద్దుకుంటూ ...

'ఒరేయ్ వెధవాయి కాసేపు నోరు మూసుకోరా ... వెధవ అప్రాచ్యపు మాటలు నీవును, ఎందుకురా అలా ముందస్తుగా శకునాలు పెడతావు. అసలు ఆ చిలకతీసిన ప్రశ్నలు చాలా మందికి వచ్చాయని గదరా వాడు చెప్పాడు... ఏం ...! అని గదమాయించి కొశ్చెనుమార్కు మొహం పెట్టేటప్పటికి 'సరేకాని లేరా' అని కొంచెం ప్రయత్నించి అన్నాడు శంకరం.'

'ఒరేయి పరీక్ష రేపేగాబట్టి, ఎక్కవసేపు చదువకూడదు గాబట్టి, ఒక్కసారి మొత్తం

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



21 (A) Air Squadron – Juniors

LIBRA
VIJAYAW



21 (A) Air Squadron – Seniors

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



'A'–Coy 7th Andhra Bn–NCC.

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



'A'–Coy 7th Andhra Bn–NCC.

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



35 (A) Rifle Coy – NCC.

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA



44 (A) Rifle Coy – NCC.

జవాబులు చూసుకొని పడుకొని తెల్లవారు ఝామున లేద్దామని తీర్మానించుకొని ముగ్గురూ పెందలకాడే ఎనిమిది గంటలకి పడుకున్నారు.

ముగ్గురు మర్నాడు తెల్లవారఝామున పెందలకడే లేచారు. కాలకృత్యాలు తీర్చుకొని నవీనపద్ధతిలో అంటే 1962 మోడలులో టకప్పులు చేసుకొని, టైం ఉందిగదా అని ముగ్గురూ మూడుమూలల నుంచొని కాలగమనాన్ని చూసుకుంటూ చదవసాగారు.

ఇంతలో శంకరం వున్నట్టుండి, 'ఒరేయ్ గోపాలం యిప్పుడు చదువుతూంటే అసలు నాకేమీ రానట్లుగా కనబడుతోంది ...అసలు నేను చదివేది నాకే అర్థం కావటం లేదురా ... నాకేదో భ ...యం ...గా ...ఉం ...ది రా!!! అంటూ ఉన్న భయాన్నంతా వెళ్ళబోసాడు.

రామానికి ఒకసారి కళ్ళవెంబడి నీళ్ళుతిరిగి 'ఒరేయ్ నాగతీ అంతేరా ... అసలు చదువుతుంటే నా కళ్ళకు అక్షరాలే కనబడటం లేదురా....!!'

'ఛ, ఛ, ఛ, నోర్మూయండి...ఆడపిల్లలులాగా అలా ఏడుస్తా రెందుకురా. అర్థం కాకపోతే చదవబోకండి మీకో పుణ్యం ఉంటుంది.... ఒరేయ్ పరీక్ష ఒక గంట ఉంది అనగా మన దృష్టిలో అసలు చదవకూడదు. 'అందుచేత నడవండి...' అంటూ బయలుదేరబోయాడు. ఇంతలో శంకరం ఒకపెట్టున పెద్దస్థాయిలో ఒకతుమ్ము తుమ్మాడు. రామం, శంకరంలు లబోమని ఆగిపోయారు. అప్పుడు గోపాలం 'ఒరేయ్ బ్రతికున్న వాళ్ళతుమ్ములు లెఖ్ఖచేయకూడదురా. నడవండి' అంటూ గదమాయించాడు. ఇంతలో రామం కొంచెం సందేహాన్ని ఒలకబోస్తూ 'ఒరేయ్ గోపాలం చచ్చినవాళ్లు తుమ్ముతారుట్రా' అన్నాడు.

'ఒరేయ్ నోర్మూయ్ వెధవ ప్రశ్నలూ నువ్వూను.... ముందర నడవండి 'పరీక్షకు' అంటూ ముగ్గురూ నవీన హీరోల్లాగా బయలుదేరారు పరీక్షా రణరంగానికి.

* * *

'ఒరేయ్ గోపాలం ఏమిట్రా నీ లాటరీ ప్రశ్నలు ఒక్కటికూడా.... రా .... లే .... దు' అని ఏడుస్తూ అడిగాడు శంకరం.

'ఒరేయ్ నేనేం చెయ్యనురా .... ఆ చిలక తీసిందికదా తప్పకుండా వస్తాయనుకున్నానురా .... అది నా తప్పుట్రా ....' అని వాపోయాడు గోపాలం.

'ఒరేయ్ యిప్పుడు ఏం చేద్దాం రా.. .నిలువునా మమ్మల్ని నట్టేట్లో ముంచావు గదరా బాబూ....' అన్నాడు శంకరం.

'ఒరేయ్ ఇప్పుడు రాకపోతే రాకపోయాయి లేరా....' అన్నాడు గోపాలం.

'అంటే'

'అంటే ఈ క్వశ్చన్స్ ఉన్న య్యా చూశావు.... మనము ఈ మార్చికి చదివినవి. సెప్టెంబరులో తప్పవన్నమాట'

'ఓరి అప్రాచ్యుడా అప్పుడుకూడా నిన్నే నమ్ముకోవాలి. చస్తే నమ్మనురా .... అది సరే

కాని మన రామంగాడు బాగా వ్రాసేస్తు కనబడుతున్నాడురా ....' అన్నాడు శంకరం.

'నోర్మూయ్యరా .... బాబూ. అసలే విసుగ్గా ఉంది. వాడు మనలాటివాడే . .. మనం చదివినవే చదివాడు వాడూను .... అడుగో ! అఘోరిస్తున్నాడు వాడూను' అన్నాడు గోపాలం.

'ఏంరా బాగా రాశావురా ... ' అన్నాడు శంకరం రామం వచ్చి రావటంతోనే.

'ఓరేయ్ ఒక్కలాటరీ క్వశ్చెనూ రాలేదురా, ఏమన్నా కూర్చొంటే ప్రక్కవాడి వలన హెల్పు లభిస్తుందేనని ఆశించాను. అది కూడా వ్యర్థమై పోయింది. వాచరు వచ్చి 'మిష్టర్, చాలా శ్రమపడుతున్నావు నీ శ్రమను నేను చూడలేను, సెప్టెంబరుకి మళ్ళీ రా నాయనా అంటూ అచ్చు మా నాయనమ్మ చెప్పినట్లుచెప్పి పేపరు తీసుకొని పొమ్మన్నాడురా!' అంటూ బావురు మన్నాడు.

'అలాగు రా.... మాకు అసలు పేపరు చూసేటప్పటికి బేజారెత్తి తలనొప్పి లంకించుకొందిరా ...: అందుచేత గంటలోనే తిరిగొచ్చాము...' 'ఒరేయ్ గోపాలం పరీక్షలు రానూ వచ్చాయ్, పోనూ పోతున్నాయ్...' అన్నారు రామం, శంకరంలు పరీక్షలు సరిగా వ్రాయలేక పోయినందులకు విచారాన్ని, పరీక్షలు వెళ్ళిపోతున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరస్తూ.

ఇంతలో గోపాలం పెద్దహీరో పోజుపెట్టి 'ఒరేయ్ అబ్బాయిలూ యీ పరీక్షలు ఎలాగో అయిపోయాయి... మనం విచారించి లాభం లేదు. 'Do't think about past, think about future' అని మన పెద్దలు చెప్పిన విధంగా మనం మళ్ళీ రాబోయే సెప్టెంబరు పరీక్షలు బాగా వ్రాసి ఫస్టుక్లాసు తెప్పించుకుందాం' అంటూ చమట తుడుచుకొని, పడ్డ పాట్లనీ మర్చిపోదామని సాపాటు కోసం పరిగెత్తేడు 'ఏపాటు లేకపోయినా సాపాటు తప్పదు గదా' అనుకుంటూ,

'అవున్లే వాడుచెప్పింది నిజమే.... మార్చి పోతే పోయింది, మన సెప్టెంబరు ఎలాగో ఉండనే ఉంది.' అనుకుంటూ రామం, శంకరం గోపాలాన్ని అనుసరించారు.

జననీగర్భములోన నుండగ విదేశంబేగి, పెక్కేండ్లకున్
జనుదే దండ్రినిగాంచు బిడ్డవలె నీ సంబంధమున్ మున్ను నే
గన కీవేళ నెరింగి, స్నేహభయశంకా ముత్ర పాశ్చర్య భా
జనమై నిల్చితి జేరదీసికొనవే సద్భక్త చింతామణీ !

# తోఁటమాలి

మూలము :
రవీంద్రనాథ ఠాగూర్.

అనువాదము :
నాగళ్ళ గురుప్రసాదరావు, యం.ఏ.

1. నిండు కడవను నడుముపై నిలిపి, యేటి
ప్రక్కబాటను జనుచు బిరాన ముద్దు
మొగము నిటు త్రిప్పి, యసియాడు మునుఁగునుండి
వాలుఁజూపుల నను జూచి తేల నీవు ?

2. తరఁగలెత్తు నీటిఁ దాఁకి గగుర్పాటు
వడయఁజేసి, నీడవాఱు దరికి
నూడ్చు గాడ్పువోలె నొలసె నామీఁద నా
మెఱుఁగుఁజూపు మునుఁగు టిరులు చీల్చి

3. ఇరులు చెరలాడు గదియందు, తెఱచియున్న
యొక గవాక్షమునుండి వేఱొక గవాక్ష
మునకు రివ్వున నెగిరి రేయిని మఱుంగు
వడు దినాంతఖగమ్మట్లు వ్రాలెఁజూపు.

4. కొండలవతల దాఁకొనియుండు తార
వీవు; నేనా తెరువు వట్టి యేగువాఁడ;
నిండు కడవను నడుముపై నిలిపి, యేటి
చెంత తెరువునఁ జనుచు నొకింత తాళి
మునుఁగుఁ జాటున నుండి నా మోము దెసకు
వడివడిం దళ్కుఁజూడ్కులు పఱపితేల ?

ANDHRA LOYOLA COLLEGE LIBRARY VIJAYAWADA

# మహాకవిగా మన గురజాడ

M. K. సూర్యప్రకాశరావు, I B. Sc.

ఆధునిక ప్రపంచ సాహితీచరిత్రలోని కవులను వారి, వారి రచనలదృష్ట్యా పరిశీలించిన రెండుతెగలుగా నగుపిస్తారు. తాత్కాలికా సందార్థమై చదివినంత సేపు పఠితల నుత్తేజింపఁ జేయుటకు క్షణికోద్రేకముఁ గలిగించు కవిత నల్లేవారు కొందరు – రచించినవి సంఖ్యలో స్వల్పమైనా, అర్థంలో అనల్పమై సకలజన మనోరంజకముగా దేశ పురోభివృద్ధికొఱకు, ఔత్యున్నతికొరకు, ఆదర్శభావాలతో, సదా శాశ్వత స్పందనతో నిత్యనూత్నముగ నలరారే అమర రచనల సృష్టించేది కొందరు. కీ॥ శే॥ గురజాడ వేంకట అప్పారావుగారీ రెండవ తెగకుఁ జెందినవారని చెప్పుట యేమాత్రము సత్యదూరము కానేరదు. ఆధునిక తెలుగు సాహితీ ప్రపంచములో కీ॥ శే॥ గురజాడ ఒక 'ధృవతార'. వారి రచనలు మొత్తంసంఖ్యలో స్వల్పమై, అన్నీ కలిపి యొకసంపుటికంటె నెక్కువగ నగుపించకపోవచ్చు. కానీ, వారి ఆదర్శభావాలు, విశిష్ట రచనా సరళి, సర్వదా సహృదయుల హృదయాలలో మెదలుతూండటమే గాక, సంఘ వ్యవస్థ పరిణామాలతో ఆ స్వల్పరచనలు సాధించిన విజయాలుమాత్రం ప్రశంసనీయాలు.

కవిత్వం వ్రాయుటమనేది ఒక యత్యుత్తమ కళ – అయితే అర్థ గాంభీర్యముతో, శబ్ద మాధుర్యముతో, లలిత కోమల పదజాలంతో, గాన యోగ్యమైన, శ్రవణానందదాయకమైన కవితనల్లుట యొక విశిష్ట విధానం. కీ॥ శే॥ అప్పారావుగారి రచనలలో మనకు "కమ్మని కవిత"లో నుండవలసిన సర్వ విశిష్ట గుణాలు ఉత్తమశ్రేణిలో ద్యోతకమగుతవి. కవిగా,

భాషావేత్తగా, విద్యావేత్తగా సద్విమర్శకుడుగా, గురజాడ చేసిన నూత్న ప్రయోగాలు సాధించిన ఫలితాలు సదా సంస్మరణీయములు.

*జీవితం:–* గురజాడవారు విశాఖపట్టణం జిల్లా రాయవరం గ్రామంలో 1862 వ సంవత్సరం సెప్టెంబరు నెల 21 వ తేదీన జన్మించారు. విజయనగరం కళాశాలలో వారు 1886 లో B. A. చదివి కృతార్థులైనారు. పట్టభద్రులు కాకమునుపే కొన్నాళ్ళు (1884 లో ...) ఉపాధ్యాయ వృత్తిలో పనిజేసారు. తరువాత కొన్నాళ్ళకు Deputy collector Office లో Head clerk గా జేరటం జరిగింది. కాని, ఆ ఉద్యోగంలో జేరి నైదారు మాసాలలోనే దానికి స్వస్తిం జెప్పి విజయనగర కళాశాలలో Lecturerగా ప్రవేశించి విద్యాసేవ చేయుటం జరిగింది. 1896 జూన్‌లో వారి యస్వస్థత కారణంగా విజయనగరం ఆనందగజపతి మహారాజావారు లెక్చరరు పదవి నుండి మాన్పించి "సంస్థాన శాస్త్ర పరిశోధకు"నిగా నియమించారు. అప్పారావుగారు మద్రాసు విశ్వవిద్యాలయపు "సెనేటు"లో యావజ్జీవిత సభ్యులుగా గూడ పరిగణింపబడినారు.

<u>ముత్యాల సరాలు:–</u> అప్పారావుగారు "ముత్యాల సరమ" అనే చక్కని తెలుగు చంధస్సునాంధ్రభాషకందించారు. వారు రచించిన గేయాలలో "కమ్మని, తెలుగుదనము" సులభగ్రాహ్యమైన విశిష్ట భావార్థ సమ్మేళనము, మధురాతి మధురంగా సాగిన రచనా సంవిధానము గోచరిస్తవి — "పూర్ణమ్మ", "కన్యక", "కాసులు", "లవణరాజు కల", మొదలగు రచనలు వారి సరళ రచనా ప్రతిభకు కొన్ని మచ్చుతునకలు. నిజమైన ప్రేమంటే యేమిటో వారు "కాసుల"నే రచనలో ...

"మరులు ప్రేమని మదిని దలంపకు;
మరులు మరలును వయసు తోడనె;
మాయ మర్మము లేని నేస్తము,
మగువలకు మగవారి కొక్కటె
బ్రతుకు సుకముకు రాజమార్గము
ప్రేమనిచ్చిన ప్రేమవచ్చును
ప్రేమనిల్పిన, ప్రేమనిలుచును"

—అని వివరిస్తారు.

"పూర్ణమ్మ"–అనే గేయ మత్యుత్త మశ్రేణికిం జెందినది. భావతీవ్రతతో, నాటకీయ కథనా విధానంతో, ఆనాటి సంఘంలోని దురాచారాలను, వాటివలన కలిగే ఫలితాలను, బహుస్వల్ప పదజాలంతో, రమ్యంగా రస నిర్భరంగా చిత్రిస్తూ రచించారు ఆయన.

"మేలిమి బంగరు మెలతల్లారా!
కలువల కన్నుల కన్నెల్లారా!
తల్లులగన్నా పిల్లల్లారా!
విన్నారమ్మా యీ కథను." —అని

గేయంప్రారంభమవుతుంది. "పూజారింటపుట్టిన చిన్నది పూర్ణమ్మ", "కాసుకు లోనై తల్లీదండ్రీ" ఆమె నొకముదుసలికిచ్చి వివాహం చేస్తారు. కొన్నాళ్ళకు భర్త ఆమెను తీసుకొని పోవ వస్తాడు. భర్తతో వెళ్ళబోయే ముందు ఆమె అలవాటు ప్రకారం దుర్గగుడికి వెళ్ళి ఎంతసేపటికి తిరిగిరాదు. ఆ విషయాన్ని వివరిస్తూ గురజాడ ...

"కన్నుల కాంతులు కలువల చేరెను
మేలిమి జేరెను మేనిపసల్ !
హంసలజేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ" —అని

గేయాన్ని ముగిస్తారు. చదువరుల హృదయాలను కలచివేసి, కళ్ళెంట నీళ్ళు తెప్పించి వారినొక అవ్యక్తానుభూతిలోనికి తీసుకుపోతుందీ గేయం.

"ముత్యాలసరా"లనే రచనలో—పట్టణమునకు వెళ్ళి సంఘ సంస్కరణా ప్రవీణులతో పది దినములు మెలగి, యొకనాటి వేకువ నిల్లుఁజేరిన భర్తనుఁజూచి దురభిప్రాయపడి యాతని ప్రేయసి వికలమైన మనస్సుతో "కోపము నాపజాలక" భర్తృ హృదయము నొచ్చుకొనునట్లు మాటలు విసరుతుంది.

"తోటికోడలు దెప్పె, పోనీ;
సాటివారోదార్చె, పోనీ;
మాటలాడక చూచి నవ్వెడి
మగువ కేమందున్." —అని

భర్తముందు తనసోదను వెళ్ళబోసుకుంటుంది. ఆనాటి వర్ణాశ్రమ ధర్మశృంఖలాలు ఆ యమాయకురాలైన స్త్రీ నెంతగా బంధించి వేశాయో స్పష్టంగా అర్థమౌతుంది.

<u>వాడుకభాష కన్యాశుల్కము:-</u> "సంస్థాన శాసనపరిశోధకుడు"గా నియమింపబడిన యనంతరము అప్పారావుగారు "కళింగదేశ చరిత్ర" వాడుకభాషలో వ్రాయటానికి పూనుకున్నారు. వాడుక భాషా ప్రచారానికి గిడుగు రామమూర్తిగారు పండిత ప్రకాండులతో హోరాహోరీగా పోరాడుతున్న దినములవి. గ్రాంధిక భాషలోనే రచనలు సాగించాలని ప్రచురణకర్తలు పట్టుబడితే, "నాది ప్రజల ఉద్యమం, దానిని యెవరిని సంతోష పెట్టడానికి వదలుకోలేను"—అని సమాధాన మిచ్చిన అప్పారావుగారు వాడుకభాషలో రచనలద్వారా సామాన్య జనంతో సాహిత్యానికి సన్నిహిత సంబంధం సృష్టించారు. అప్పారావుగారు వారి "కన్యాశుల్క" మను నాటకాన్ని 1896 లో వాడుక భాషయందు రచించారు. కన్యాశుల్కం వాడుక భాషలో వ్రాయడం గురించి ఆయన ఆనాటకముయొక్క మొదటికూర్పు పీఠికలో వివరిస్తారు.

"I Clothed the play in the spoken, dialect not only that it is better intelligible to the public than the literary dialect, but also from a conviction that it is the proper comic diction for Telugu."

సజీవపాత్ర చిత్రణలో గురజాడ ప్రతిభాశాలి. తెలుగు ప్రజల మనఃఫలకాలపై శాశ్వత ముద్ర నాపాదించుకొనిన, యాతని సజీవ పాత్రలలో ప్రముఖమైనది, మొదటిది— "గిరీశం" పాత్ర; రెండివది — "మధురవాణి" పాత్ర. గురజాడవారిపేరు వినిన వెంటనే ప్రథమంగా స్ఫురించే అమరనాటకం "కన్యాశుల్కం". సజీవ పాత్రలతో, ఆనాటి సంఘ వాతావరణము, సంఘముయొక్క కట్టుబాట్లు మూఢ నమ్మకాలు, దురాచారాలు మొదలగు వివిధ ప్రధానాంశాలను కళ్ళకు కట్టినట్లే నాటకంలో ఆయన చిత్రించారు. అసలీ నాటక రచనకు వారెందుకు పూనుకొనవలసి

వచ్చిందో 'కన్యాశుల్కం' రెండవకూర్పు పీఠికలో నీ క్రిందివిధంగా ఆయన వ్రాశారు.

"I wrote it to advance the cause of Social Reform and to combat a popular prejudice that the Telugu language was unsuited to the stage."—

ఈ నాటకంలోని గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు, పాత్రలను పరిశీలించిన చాలు; వారి కలం బలమెటువంటిదో స్పష్ట మౌతుంది. అర్ధశతాబ్దికి పూర్వమే రచింప బడిన ఈ నాటకానికి మన సాహిత్యంలో సాటి యైన మరొకనాటక మీనాటికీ రాలేదనటం అతిశయోక్తిగాదు. సంఘ దురాచార నిర్మూల నము ముఖ్యోద్దేశముగా దానితోపాటు హాస్య రసాన్ని పోషిస్తూ నిత్యనూత్నమైన ధోరణిలో యీ నాటకాన్ని కడు రమ్యంగా రచించారు. తెలుగునాట యీ నాటకం పొందిన ప్రశంసలు ప్రేక్షకాదరాభిమానాలు ఇంతింతని; చెప్ప నలవిగాదు.

<u>అభ్యుదయ వైఖరి</u>:-గురజాడ అప్పారావు గారు జాతీయవాది. సంఘ సంస్కరణాభిలాషి. వారి రచనలలో జాతీయ భావాలు సంస్కర ణాభిలాషిత్వం స్పష్టంగా గోచరించడమే యిందుకు ప్రత్యక్ష తార్కాణం. కందుకూరి వీరేశలింగం పంతులుగారాంధ్ర దేశంలో బ్రహ్మసమాజ భావాలను విరివిగా ప్రచారం చేస్తున్న దినములవి. గురజాడ వారిలోకూడ బ్రహ్మసమాజ భావాలు జాతీయ భావాలతో బాటు బలంగా నాటుకొన్నవి. 1887 లో వారు కాంగ్రెసు సభలలో నుపన్యాసాలిస్తుండేవారు. 'జ్ఞాన వాసిష్టం' నుండి గ్రహించబడిన 'లవణ రాజుకల'—అనే రచనలో వర్ణవ్యవస్థ మాసి పోవాలని, ఆదర్శయుతంగా ...

మలిన దేహుల మాల లనుచును
మలిన చిత్తుల కధికకులముల
నెలవొసంగిన వర్ణధర్మము—ధర్మంబె!

అని యెలుగెత్తి చాటారు. 'ముత్యాలసరాలు' లో కూడ వర్ణమత విభేదాలు విస్మరించాలని, భేధభావాలు సమసిపోయి అందరు కలసి పోవలయునని ...

యెల్లలోకము వొక్కయిల్లై,
వర్ణభేదము లెల్లకల్లై,
వేలనెరుగని ప్రేమబంధము
వేడుకలు కురియు.
మతములన్నియు మాసిపోవును,
జ్ఞానమొక్కటి నిలచి వెలుగును—అని

తన ప్రగతిశీల దృక్పదాన్ని ప్రదర్శించారు. విగ్రహారాధనను గురించి 'మనిషి' అనే గేయంలో ...

మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని సాగిమొక్కకు
మనుషులంటే రాయి రప్పల
కన్న కనిష్టం—అని

మూఢనమ్మకాలపై తనకుగల యభిప్రాయాన్ని విడమర్చి చెప్పారు. 'తోకచుక్క' రావటం వల్ల ఏదో అరిష్టము కలుగబోతున్నదన్న మూఢనమ్మకాన్ని ఖండిస్తూవారు 'ముత్యాల సరాలు' లో

దూరబంధువు యితడు భూమికి,
దారిబోవుచు చూడవచ్చెను

డెబ్బ దెనుబది యేండ్లకొకతరి
నరుల కన్నుల పండువై
తెగులు కిరవని కతల పన్నుచు
దిగులు జెందుట దేటి కార్యము?—అని

సమాధానమిచ్చి విమలమైన తన యభ్యుదయ వైఖరితో ...

తలతునేనిది సంఘసంస్కర
ణ ప్రయాణ పతాకగాన్ —అని

తన సంస్కరణ ప్రియత్వాన్ని విశదంచేశారు.

<u>ఇతర రచనలు</u>:-యావజ్జీవిత సభ్యులుగా మద్రాసు విశ్వవిద్యాలయపు సెనేటులో పరిగణింపబడిన యనంతరమా విశ్వవిద్యాలయానికి రెండు "నివేదన"లను సమర్పించిరి. విద్యాలయములలో సంస్కృత మాతృభాషల బోధనా విధానములు, పాఠ్యగ్రంథములుగా నెట్టి తెలుగు వచన రచనలను నియమించవలెనో "విశ్వవిద్యాలయములు – సంస్కృత మాతృభాషలు" ఆంధ్ర వచన రచన" లను వ్యాసములలోఁజర్చించిరి.

సద్విమర్శకుడుగా అప్పారావుగా రగ్రగణ్యులు. బెజవాడ శాసనమండలి నన్నయకుఁబూర్వుడైన "యుద్ధమల్లుని" "మధ్యాక్కర" పద్యముల నాధారముతో, నన్నయకు ముందే తెలుగులో పద్యరచన కలదని సమగ్రశాసన పరిశోధ నాధారములతో "ఆంధ్రకవితా పితామహ" యను వ్యాసమున నిరూపించిరి.

అప్పారావుగారి ప్రకృతి వర్ణనలు ప్రశంసనీయాలు. వారు రచించిన "నీలగిరిపాటల"లోని ప్రకృతి వర్ణనలు వారి ప్రతిభా ప్రదర్శకములు. నీలగిరి ప్రాంతాలను వర్ణిస్తూ ...

నిచ్చలు నగముల – నీటుగుతోఁటల
విచ్చలవిడిచను – నచ్చపు మొగుళుల
నచ్చరఁగేరెడు – మచ్చెకంటులిట
మించు తీవలన – మించిచరింతురు – అని

మధుర మంజుల పద విన్యాసంతో, కడు రమ్యంగా, రసమయంగా రచించారు.

గురజాడవారీ 'నీలగిరి పాట' లను "Songs on the Blue Hills" అను పేర ఆంగ్లభాషలోని కనువదించిరి. పై గీతమునకు వారి అనువాదము గమనించండి.

"In the masses of clouds that love to haunt the gardens on the hill slopes, fish - eyed damsels flit about like lightnings."—ఉదకమండలంపై వారికెంత మక్కువో వారాగిరులపై రచించిన గీతముల వలన స్పష్టమౌతుంది.

సాటియేది యూటికెందు
స్వర్గమైన దీనికిందు
(Ooty has no equal ;
Heaven itself is inferior.)

అని వ్రాశారువారు. కొన్ని సంస్కృత శ్లోకములను అప్పారావుగారు సరసమైన సరళిలో తెలుగు భాషలోనికి అనువదించారు. మచ్చుకొక ఉదాహరణ.

శ్లో॥ దాతృత్వం ప్రియవక్తృత్వం
ధీరత్వము చితజ్ఞతా
అభ్యాసేన నలభ్యంతే
చత్వార స్సహజాగుణాః

అను మూలశ్లోకాన్ని వారు తెలుగులో ...

కం. ఈవియు దియ్యని మాటయు
భావంబున జేయతగిన పనితెలియుటయున్
ఠీవియగు ధైర్యభావము
రావునుమీ యొకనివలన రావలె తనతోన్

—అని సులభమైన చక్కని శైలిలోని కనువదించారు. కీ॥ శే॥ గురజాడవారు "ఋతు శతకము" రచించారు. కాని మన దురదృష్ట వశాత్తు యీ శతకము సంపూర్తిగా లభ్యమగుట లేదు.

అప్పారావుగారు సరస సంభాషణా ప్రియులు. ఒకసారి నీలగిరిలో నున్నప్పుడు శ్రీ చక్రవర్తుల తాతాచార్యులవారు తనపై యొక గీతమును చెప్పవలసినదిగా నభ్యర్థించిరట. అపుడు అప్పారావుగారు ...

నూగు మీసపుకట్టు,
కానరాని బొట్టు,
నోటాన సిగరెట్టు,
కోటు వింతకుట్టు,
చేకట్ల జిలుగు వెండికట్టు,
నీలగిరి కొలనుగట్టు,
పై విహరించు వైష్ణవ బొట్టు — అని

చమత్కారంగా గీతముఁ జెప్పిరట. వారి హాస్య ప్రియత్వము తెలియవలెనన్న "కన్యాశుల్కము" "కొండు భట్టీయం" చదివి చూడవలెను.

కన్యాశుల్కం పంచమాంకం చివరలో వితంతువైన మీనాక్షిని వివాహం చేసుకొందునని చెప్పి ఆమెను మోసముఁజేసి తుదకు వెంబడిపడి వచ్చుచున్న యామెను తప్పించుకొన వీలుగాక రామప్పపంతులు మధురవాణి యున్న తన యింటికివచ్చును. విషయ మర్థం చేసికొనిన మధురవాణి రామప్పపంతుల్ని తలుపవతలనుంచి, మంగళ హారతిఁదెచ్చునంతవరకు వెలుపల నుండమని లోనికివెళ్లును. రామప్పపంతులు భయపడి కాలకృత్యాలు తీర్చుకొనుటకు చెఱువువైపునకు వెళ్ళును. మధురవాణియున్న గృహము తన స్వంతమైనను తను నిరాటంకముగా లోనికేగుటకు వీలుపడక మీదు మిక్కిలి మధురవాణిచేఁ దీవ్రముగా తిరస్కరింపబడును. అప్పుడు దాసరివేషములో శిష్యుడు "చిలుకా!" యనే మకుటముతో నొక తత్త్వగీతము పాడుకొనుచు పంతుల్ని వెంటపడి భయపెట్టును. ఈ తత్త్వగీతముఁ బరిశీలించిన "అల్పాక్షరే అనల్పార్థ రచన" మను మహాకవి లక్షణము గురజాడ వారియందు సంపూర్ణముగా గలదని రుజువగును.

"ఇల్లు యిల్లనియేవు – యిల్లునాదనియేవు
నీయిల్లు యెక్కడే చిలుకా
ఊరికి ఉత్తరాన సమాధిపురములో
కట్టెయిల్లున్నదే చిలుకా!
... ... ...
మూణ్ణాళ్ళ బ్రతుకునకు మురిసేవు తృళ్ళేవు
ముందుగతి కానవే చిలుకా!
కట్లలే చుట్టాలు! కట్టెలే బంధువులు
కన్నతల్లెవ్వరే చిలుకా?
నిన్ను మోసేరు నలుగురు వెంబడినిపదిమంది
నువ్వుకాలిపోయేదాక
కావలుందురుగాని
కడకు తొలిగొత్తురు
వెంట నెవరూరారు చిలుకా!"

దేశభక్తి గేయం:- కీ॥ శే॥ గురజాడవారి రచనలన్నిటియందును "దేశమును ప్రేమించుమన్నా" - అను దేశభక్తిగేయ మత్యంత ప్రధానమైనది. ఏ యితర జాతీయ గీతాలలో లేని భావగాంభీర్యం, అర్థమాధుర్యం, యీ గేయంలోనిండి యున్నవి. ఉత్తమదేశభక్తిపై రచింప బడిన గేయావళిలో నీగేయ మత్యుత్తమ స్థానాన్ని నలంకరించ దగినది. ఉత్తేజకరమైన యాదర్శ భావార్థాలతో, సులభ గ్రాహ్య రచనా సంవిధానంతోఁ గూడిన ఈ గేయం తెలుగునాట వాడవాడలయందు మారుమ్రోగి, విశేషాదరాభిమానాలను గడించుకొనినది. 1910 లో రచింపబడిన యీ గేయంలోని విశిష్ట భావచిత్రణా ప్రమాణాలు ఈనాటికీ ప్రముఖులని చెప్పబడుతున్న రచయితల కందనంత ఉన్నత స్థాయిలోనున్నవి.

"దేశమును ప్రేమించు మన్నా
మంచియన్నది పెంచుమన్నా;
వొట్టిమాటలు కట్టిపెట్టోయి
గట్టిమేల్ తలపెట్టవోయి"—అని

గేయం ప్రారంభమయి సర్వజనుల హృదయాలలో దేశభక్తి నుద్భవింపఁ జేస్తుంది. అసలు దేశమంటే యేమిటో ఈ విధంగా ...

"దేశమంటే మట్టి కాదోయి
దేశమంటే మనుషులోయి"—అని

వివరిస్తుంది. అనర్థ దాయకమైన స్వార్థాభిలాషను విడనాడాలని, తోడివారికి సర్వదా చేతనగువరకు సాయపడాలని—

"స్వంతలాభము కొంతమానుకు
పొరుగువాడికి తోడుపడవోయి"—అని

యుపదేశిస్తుంది. మనస్సులో ఆశయాలు, కోర్కెలు, పెంచుకొనటమే ప్రధానముకాదని, అవి సఫలీకృతములగుటకు వివిధ మార్గాన్వేషణ క్రమపద్ధతిలో సర్వదా సాగించాలని, నిజమైన దేశపౌరునకు బద్ధకం కూడదని ఈ గేయం:-

"దేశాభిమానం నాకు కద్దని
వట్టిగొప్పలు చెప్పకోయి;
పూని యేదైనాను వొకమేల్
కూర్చి జనులకు చూపవోయి"—అని

బోధిస్తుంది. జాతి మత భేదాలు సంఘ పురోభివృద్ధికి కంటకతుల్యములని, మతము పేరుతో హింసాకాండలకు దిగకూడదని ఈ గేయం ... ...

"చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయి
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయి—అను

విధులను వివరిస్తుంది ...

"మందగించక ముందు అడుగేయి
వెనకపడితే వెనకేనోయి"—అని

యుద్బోధిస్తూ నిరాశా నిస్పృహలు తగవని, యెప్పటి కప్పుడు నూత్నోత్సాహాన్ని కలుగజేస్తుందీ గేయం... నిద్రణావస్థలోనున్న దేశప్రజలను మేల్కొల్పి నవ్య చైతన్యంతో దారిలో దేశభక్తిని రేకెత్తిస్తుందీ గేయం.

"ఆకులందును అణగి మణగి
కవితకోయిల పలకవలెనోయి
పలుకులను విని దేశమందభి
మానములు మొలకెత్తవలెనోయి"

—అని యొక దివ్యసందేశంతో గేయం ముగుస్తుంది.

గడచిన పోయిన యే దేశచరిత్రనుగాని, యే దేశముయొక్క గొప్పదనాన్నిగాని ప్రస్తావించదీ గేయం. దేశ భవిష్యత్తును దాత్తంగా మలచుకొనేటందుకు, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని పదికాలాలపాటు పచ్చగా నిలుపుకొనేటందుకు విశ్వమానవ కల్యాణాన్ని నెలకొల్పుకునేటందుకు, వెలుగుబాటఁ జూపిస్తుందీ గేయం. ఇతర జాతీయ గీతాలలో లేనిది, ఈ గీతంలోనున్నది ఈ విశిష్ట విషయమే. ఒక దేశానికి, ఒక కాలానికి పరిమితం కాని దీ గేయం. ప్రపంచంలోని ప్రతిదేశానికి, ప్రతి మానవునికి, సదా వర్తిస్తుంది. సర్వదా శిరోధార్యమైన యొక సందేశాన్నందిస్తుంది.

విఖ్యాత రచయిత శ్రీశ్రీ గారొకచోట; ఈ దేశభక్తి గేయాన్ని గురించి ప్రస్తావిస్తూ "ఈ గీతం పావురంలాగా ప్రశాంతంగా రవళిస్తూనే సింహంచేసే క్ష్వేళాధ్వని స్ఫురింపఁజేస్తుంది" అని వ్రాశారు. సాహిత్య జగతిలో గురజాడవారిని మహాకవిగా నిల్పటానికీ దేశభక్తి గీత మొక్కటిచాలు.

సాహిత్యమందుఁ దన విజ్ఞాన చంద్రికలను బహుముఖముగ వెదఁజల్లి, జనుల యభిమానము నపారముగా గడించి సదా సాహిత్యాంబరమున ధృవతారవలెఁ బ్రకాశించువాడు మహాకవి. అట్టి మహాకవి రచనలవలన లోకమునఁ జైతన్యమేర్పడును. అతడు తన రచనలమూలమున ప్రజలను మురిపించి, వారిని సక్రమ పద్ధతిలో నడపించి సంఘ శ్రేయస్సు నెలకొల్పును. "ఆనాటి మత సాంఘీక రాజకీయ వాతావరణములను ప్రస్ఫుటముగ ప్రతిబింబించుచు, ననేక సంస్కరణలకు దోహదకారియై సర్వజనుల మనఃఫలకాలపై శాశ్వత ముద్రఁబొంది, ఆచంద్ర తారార్కమై విరాజిల్లు కవిత్వమును సృష్టించి జన్మధన్యతఁ బొందిన మహాకవి మన గురజాడ అప్పారావుగారు.

ఆధునికాంధ్ర సాహిత్యవనాని కొకరూపు దిద్ది, తన ప్రతిభా సంపత్తిచే నిత్యనూత్న పుష్పలతల వెలయింపఁజేసి తన తరువాత వచ్చిన యనేక రచయితల కాదర్శ ప్రాయుఁడుగ, మార్గదర్శకుడుగ నిల్చిన "నవ్యాంధ్ర సాహిత్య యుగకర్త", "వైతాళికుడు"—అగు గురజాడవారు 1915 నవంబరు 30వ తేదీన అస్తమించారు.

కీ॥ శే॥ మహాకవి గురజాడ శతజయంత్యుత్సవము లీ సంవత్సరం వాడవాడల అత్యంత భక్తి గౌరవాలతో జరుపబడుచుండటం చాల ముదావహం. మహాకవిగా మన గురజాడ చూపిన యడుగు జాడలలో, వారి విశుద్ధాదర్శభావాలను, సలహాలను విస్మరించక సంఘం సాగిపోతున్నప్పుడే వారి యాత్మకుశాంతి లభిస్తుంది. అప్పుడే వారాశించిన విశ్వశాంతి నెలకొల్పబడుతుంది.

వారు చూపిన ప్రగతి పథంలో నిశ్చలంగా సాగినప్పుడే విశ్వశాంతితోఁబాటు శతజయంత్యుత్సవముల ఫలితం మనకు దక్కగలదు—

కం. సుకృతాత్ములు రససిద్ధులు
సుకవీంద్రులు విజయ నిధులు।సుమ్ము తదీయాధిక కీర్తి శరీరంబులు
ప్రకటజ రామరణ జన్మ।భయరహితంబుల్....

(భర్తృహరి.)

# శ్రద్ధాంజలి

గూడూరి గంగాధరం, I B. Sc.

జయము మర్త్యమరాధి పాచార్య వర్య!
స్వాగతము రాజరాజ సంస్థాన సుకవి!
ప్రణతి వాగను శాసన ప్రథితకీర్తి!
వందనము భారతీ తపః ఫలితమూర్తి!!

వేదము లభ్యసించి, సుకవిత్వము తత్వము నాకళించి, య
ష్టాదశ సత్పురాణముల సారము పార మెఱింగి, ధర్మ శా
స్త్రాదులలోని గుట్టు హృదయమ్మున నిమ్మగ దాచుకొన్న యో
యాది కవీంద్ర! నన్నయమహర్షి! గ్రహింపుము నా నమస్కృతిన్!

ఆదరణీయుఁడై రసికుఁడై, కవి పండిత పక్షపాతియై
వైదిక ధర్మమార్గ పరిపాలన దీక్షితుఁడౌ చళుక్య రా
జేంద్ర విభుండు వేఁడఁ బసమీఱ 'జయమ్ము' తెనుంగు సేసి యా
మోదము పెంచి కీర్తి పరిపూర్ణు నొనర్చితివో మహాకవీ!!

ఇమ్మహి దేవభాషపయి నెంతయు నాదృతిఁబెంచి తెన్గు పైఁ
బ్రేమము డించి పండితులు వెన్కకు నెట్టగఁ 'నాంధ్ర శబ్ద చిం
తామణి' సంతరించి యొకదారికిఁ దెచ్చితి; కావ్య యోగ్యతా
శ్రీమధురమ్ముగా వెలువరించితి భారతమున్ మహాకవీ!

వ్రాసినమూడు పర్వముల భారత భాగమె తెల్గు బాసకున్
వాసియు వన్నెగూర్చి రసవత్తరమై బహిరంత రార్థ శో
భా సము పేతమై సుకవి పండిత సన్నుతులంది నిన్ను సిం
హాసన మెక్కఁజేసినది యాది కవీంద్రుని జేసి నన్నయా!

మురజము మ్రోగినట్లు, మధు పూరము లొల్కినయట్లు, పచ్చ క
ప్పురములు కుప్పవోసినటు పువ్వుల గుత్తుల కూర్చికట్టి న
ట్లురవడిఁబాఱు గంగయటు లొప్పు భవత్కవితా మహత్త్వ వి
స్ఫురణము కుండలీంద్రునకె చోద్యముగొల్పె నదెంత భాగ్యమో!

ఆంధ్ర సాహిత్య వనమును తీర్చిదిద్ది
యందు నవ్య కావ్యలతల నలరఁ జేసి
భారతామ్నాయ రత్నము సరసముగను
జనుల కందించిన యమర జీవివయ్య!

(విశ్వ) హితమెంచి స్వస్థాన వేష భాష
లందు నభిమానముంచి దివ్యత భజించి
నీవు పన్నిన కబ్బ మీ నేలయందుఁ
బంచు కలకాలమును గవిత్వంపు విందు!!!

# ఆత్మీయత

K. సులైమాన్, P.U.C.

అది సాయంసమయం,

సముద్రపు వొడ్డున జనం కిటకిట లాడుతున్నారు. చల్లనిగాలి వీస్తోంది. జనం అక్కడ హాయిగా కాలం గడుపుతున్నారు. సూర్యుడు పశ్చిమాద్రి చేరినాడు. మీ సంతోషంలో మాకు గూడా భాగం పంచుకోనివ్వండి అన్న ఆశతోనేమో అలలు హెూరుమని వచ్చి అక్కడి రాళ్ళకు తగిలి చెల్లాచెదరౌతున్నవి.

నిర్భాగ్యుడో, దురదృష్టవంతుడో, కర్తవ్య జ్ఞానంలేక శక్తివిహీనమైౖ పేలముఖంతో పోతున్న సూర్యునివైపే యున్నవి అతని దృక్కులు. ఏదో భాధ అతన్ని పీడిస్తున్నది గంభీరభావ ముద్రధారణ చేసిన యీ ఉధధిని అంతటివాణ్ణిగానో, లేక అస్తమిస్తున్న ఆ అరుణ కిరణున్ని, యీ ప్రపంచంతో నాకు పనిలేదు. నీతో తీసికెళ్ళు అని ప్రార్థిస్తున్నాడేమో ఎవరికి తెలుసు ?

ఏదో ఆలోచిస్తున్నాడు, "సుదర్శన్" – అన్న పిలుపుతో ఉలిక్కిపడి వెనుదిరిగి చూచినాడు. ·కొంతసేపు తదేకధ్యానంగా పిలచినతనివైపు చూచి, లేని చిరునగవు తెచ్చిపెట్టుకొని నీవా "రామ్" అన్నాడు.

" అవును,'' నేనే భాయ్, యిప్పటికైనా గుర్తించావు అంతే చాలు. సరేకాని; చెప్పకుండానే ఊడిపడ్డావ్! బాగున్నావా? ఏమిటి విశేషం? ఎక్కడున్నావ్? – అని ప్రశ్నల వర్షం కురిపించాడు.

" ... ... ... ... "

" ఏమిటి భాయ్! ఆలోచిస్తున్నట్లున్నావ్ ?

" ... ... ... ... "

" సుదర్శన్! ఏమిటి అదో మాదిరిగా ఉన్నావు ?

" ఏమిలేదు రామ్, బాగానే ఉన్నానే" — చిరునవ్వు నవ్వాడు.

" లేదు, నీవేమో వ్యధపడుచున్నట్లు న్నావు".

" ఏమిలేదు ... ..."

" నేను నమ్మను నీ మానసికాందోళన ముఖంమీద ప్రస్ఫుట మవుతోంది. నీవు దాస్తే మాత్రం దాగుతుందా ! విషయం ఏమిటో చెప్పు సుదర్శన్."

సుదర్శన్ మాట్లాడలేదు. రామ్, సుదర్శన్లు చిన్ననాటి స్నేహితులు. ఒకే కాలేజిలో బి. ఎ. చదివారు. రాము తండ్రి కొంత పలుకుబడి కలవాడు. అందుచే బి. ఎ. ప్యాసయ్యాక బ్యాంకులో క్యాషియర్గా చేరి యిపుడు అసిస్టెంటు ఏజంటుగా ఉంటున్నాడు. రోజూ బీచికి రావడం అలవాటు. ఆ రోజూ అలవాటు ప్రకారము వచ్చినాడు. ఆ రోజు పనెక్కువగుటచే బుఱ్ఱ వేడెక్కింది. జనుల కోలాహలంనుండి బయటపడి ఏకాంతంగా కొంతదూరం నడిచాడు. అక్కడ సుదర్శన్ కూర్చొని వుండటం గమనించినాడు. సుదర్శన్ అవునా ! కాదా ! అన్న సంశయం వేసింది. ఏమైనా సుదర్శన్ నాకు చెప్పకుండ రాడు కదా ! ఏమో ! అత్యావసర కార్యమేమైనా యున్నదేమొ ! దగ్గరి కెళ్ళితే తెలుస్తుంది అనుకొని వచ్చినాడు. అతనురావటం సుదర్శన్ గమనించలేదు. కాని రాముమే పలుకరించాడు.

" చెప్పు సుదర్శన్ " అన్నాడు దీనంగా.

వ్యధను వ్యక్తం చేస్తున్న నయనాలు అతని వైపుకు తిరిగాయి. అతని కళ్ళనిండా నీళ్ళు నిలిచాయి. కళ్ళలో నీళ్ళు నిలుస్తాయి, కాని కారణం హృదయంలో ఉంటుంది. హృదయానికి ఏడ్చే శక్తిలేదుకాబోలు. వాని బాధంతా కన్నీళ్ళుగా ప్రవహిస్తుంది.

" నా కథ వినాలని కుతూహలంగా ఉంది కాబోలు. విను నాక్కూడా హృదయం కొంత తేలిక పడ్తుంది."

* * *

రోజులు గడుస్తున్నాయి. నేను బి. ఎ. ప్యాసయ్యాను. ఉద్యోగం చేయాల్సిన అవసరం లేకపోయింది. అప్పటికి యింటి వ్యవహారాలు నేనే చూచుకొనేవాణ్ణి. మా నాన్న వేళకి సరిగా వచ్చేవాడు కాదు. ఇంట్లో మా అక్కయ్య తప్ప ఆడదిక్కెవ్వరూలేరు. ఆమే యింటి భారం వహించింది. ఆమె భర్త ఆ వూరికే బదిలీ అయ్యాడు. అందుకే వారు మా యింట్లోనే ఉండేవారు.

తల తిరిగినట్లయింది. మా బావ ఒకరోజు అన్నమాటలకు, "మీ నాన్న రెండవ పెళ్ళి చేసుకుంటూరట ! నీకిష్టమా?"

" ఏమిటి బావా ? నాన్నేమిటి! రెండవ పెళ్ళేమిటి! ఆయనకు 40 ఏండ్లు దాటాయిగా! రెండవ పెళ్ళి ?"

"నలభై దాటితే ముసలి వాళ్ళమౌతామా? అరవై యేళ్ళొస్తే ఏమౌతాము? పెళ్ళి చేసుకో కూడదా ?



ANDHRA LOYOLA COLLEGE
LIBRARY

'అదికాదు బావా ఆయనకు నలభైయేళ్ళకు దాటాయికదా! చూస్తూ, చూస్తూ, పిల్లనివ్వడాని కెవరు సమ్మతిస్తారు?'

'అదేమిటోయ్! అదొకలెక్కా ఏమిటి? ఈ కాలంలో పిల్లలకేమి కొదవ? డబ్బుంటే చాలు ఏదైనా చేయవచ్చు!'

'ఒకవేళ యిచ్చినా ఆమె సుఖపడ్తుందా! ఒకవేళ ఆర్థిక పరిస్థితులబట్టి ఆమె ఒప్పుకున్నా, ఆమె ఆశలు అడియాశలు కావా? ఆనందం అనుభవించాల్సిన వయసులో కష్టాలను అనుభవించాలా? ఆమె మనస్సెట్లావుంటుందో ఆలోచించుబావా!'

'అదంతా ఆలోచించే సుదర్శన్ మేమంతా ఒక నిర్ణయానికొచ్చినాము. సంసారంయొక్క స్థితిగతులు ఆలోచించాలిచూడు. చిన్నవాళ్ళు ఎనిమిదిమంది పిల్లలున్నారు కదా! వీళ్ళ నెవరు పోషిస్తారు? నీవేమో పెద్దవాడవులే! మీ అక్కయ్య ఎన్నిరోజులు సంసార భారం వహిస్తుంది? ట్రాన్స్‌ఫర్ వచ్చిందంటే నా వెంట రావలసిందేకదా? అప్పుడు? విధవ. ఆమెకూ్కడా ఆశ్రయం లభించినట్లౌతుంది. ఈ సంబంధానికి బంధువులంతా సమ్మతించారు.' అన్నాడు బావ.

అంతవరకు రెండవపెళ్ళి వద్దని నిషేదించినా, పై "విధవ" అన్న పదం మంత్రంలా పనిచేసింది. ఆమె విధవ. అందులో 18 సంవత్సరాలంటే ఆనందం అనుభవించాల్సిన వయస్సు. విధిబలీయమై ఆమె భర్తపోయాడు. ఆమె జీవితం చీకటి గొయ్యారం ఐంది. ఆమె అంధకార బంధురమైన జీవితంలో వెలుగు బాట చూపాలి. కోరిక ప్రబలమైనపుడు కాలు జారవచ్చునా. ఆమెకూ్కడా ఆశ్రయం లభించి నట్లవుతుంది. విధవా పునర్వివాహాలను ప్రోత్సహించాలనే నా ఆశయానికిది ప్రథమ సోపానమనుకున్నాను. "సరే" అన్నాను.'

మా అక్కయ్య ససేమిరా ఒప్పుకోలేదు. 'ఇంతమంది పిల్లల్ని సరిగా చూచుకొంటుందా వచ్చినావిడ? పిల్లలగతేమిటి? తమ్మునికి పెళ్ళిచేస్తే పోదూ!' అన్నదట

'అదికాదే! ఈ కాలం పిల్లల్ని ఎవరు నమ్మారే! నీ తమ్ముడు బి. ఏ., చదివినవాడు. చదువుకున్న పిల్ల కావాలంటాడు. ఆ పిల్ల వచ్చిమాత్రం ఇంతమంది భారం వహిస్తుందా! చెప్పు? మీ నాన్న పెండ్లిచేసి, తర్వాత సుదర్శన్‌కు చేస్తే అత్తా-కోడండ్లు హాయిగా యింటివ్యవహారాలు చూసుకొంటారు. పిల్లల్ని చూసుకోదేమో అన్నభయం వద్దు. అంతా విచారించినాము. పిల్ల చక్కనిది. కార్యభారం వహించేదట. ఆ పిల్ల పాపం నీ వయసుదే కదా. విధవ అయినది. పాపం ఆమెగతి ఏమిటి?'— ఇంకా ఎన్నో చెప్పారు.

మా అక్కయ్యకూడ "సరే" అనక తప్పింది కాదు. పెండ్లి జరిగిపోయింది. మూడు మాసాలు కాలచక్రంలో కలిసిపోయినాయి.

కుక్కను సింహాసనమెక్కించి నట్లయింది. ఆమె సవంత యింటిలో కష్టపడి పనిచేసేదట. కాని మాయింట్లో నౌకర్లున్నారుకదా! ఒక్కపనీ చేసేదికాదు. అంతానౌకర్లే. ప్రతి చిన్నమాటకు, పెద్దమాటకు వాళ్ళను కసిరికొట్టేది. మొదట్లో పిల్లల్ని బాగానే చూసేది. కాని, రాను... ...రాను ......వాళ్ళనుకూడ శ్రద్ధగా చూడటం మానేసింది. ఆమె అందంగా

ఉండేది. దానికి దాసుడు కానివాడు లేడు కదా! మా నాన్నకూడా ఆ త్రోవలోచేర్చాడు. ఆమె కోరిన కోర్కెలన్నీ నెరవేర్చేవాడు. ఆమె ఆనందమే తన ఆనందంగా భావించాడు. మా అమ్మ నగలు పాతఫక్కీవని వాటిని చెడ గొట్టించి కొత్తరకము చేయించింది. నన్ను చూస్తే కొంచెం భయపడేది. మా నాన్న యింట్లో యున్నప్పుడు ఆమె పిల్లల్ని చూసే విధం చూస్తే "ఆమె యెంత కరుణామయి" అనుకుంటారు. నేను మొదట అట్లానే భావించి నాను. కాని తర్వాత నాది భ్రమ అని తెలుసు కొన్నాను."

పంటలు నాశనమవుతున్నాయి. ఆమె విలా సాలు తగ్గలేదు. ఆమె యాటకు మా నాన్న తాళం వేసేవాడు. నా కిదంతా సరిపడేది కాదు. రెండు సంవత్సరాలనుండి పంటలు పాడవుతున్నాయి. వర్షాలు లేవు. జనులు డబ్బు సంపాదించడానికి ఎన్నో అవస్థలు పడ్తు న్నారు. కాని, మా నాన్న లెఖ్ఖ చేసేవాడు కాదు. హెచ్చరించాను కూడా. ఇంట్లో ఏక్కువ ఖర్చులుచేయకుండ మితంగా సంసారం చెయాలని చెప్పేవాణ్ణి. కాని, ఆమె కది సరి పోదు. కొన్నిరోజులకు నేనామెకు కంటక ప్రాయమయ్యాను. నేను వెళ్లిపోతే మంచిదని భావించెడిదేమో?

నాకే ఆశ్చర్యం వేస్తుంది. ఆమె పుట్టినింట్లో ఒక్క నగ ధరించి ఎఱుగదు కదా! ఇక్కడ ఎన్ని నగలు కావాలంటుంది, ఎంత ఫ్యాష నుగా మారిపోయింది. క్రమంగా యింటి పరి స్థితులు మారబొచ్చాయి. ఆమె తండ్రి చూచు టకు అతిశాంతుడుగా కనిపిస్తాడు. కాని చాణు క్యుడు, తను చేసే చిన్నవ్యాపారం ఎత్తిపెట్టి పొలాలపై అజమాయిషీకి దిగాడు. మా నాన్న యేమి అనలేదు. నా కిదేదో కుట్రగా కనిపిం చింది కాని యేంచేస్తాను. అప్పుడప్పుడు నేను నాన్నకు యే విషయాలు చెబుతున్నది విని అతనికి లోపల్నే నాపై ద్వేషం ప్రబలం చేసింది. ఆయన నాతో మాట్లాడేవారు కాదు.

మా నాన్న వ్యవహారం నా కేమీ నచ్చ లేదు. చెప్పాలనుకున్నాను. అంత ధైర్యం రాలేదు. కాని, అప్పుడప్పుడు ఏదో చెప్పే వాణ్ణి. కాని ఆయన విన్నాడా! ఇక వూరు కుంటే లాభంలేదని నేనొక రోజు "ఏమిటీ బావా! యిదంతా? మీరైనా జోక్యం కలుగజేసికోకుంటే ఎట్లా?" అన్నాను. ఆయన క్కూడా అన్ని విషయాలు తెలుసు.

"సుదర్శన్ యిక నన్నూ, నిన్నూ ఆయన లెక్కచేయడు. ఆమెచేతిలో కీలుబొమ్మ అయి నాడు. అంత హృదయ దార్ఢ్యము గల మనిషి యిట్లెందుకైనాడా అని నాకే ఆశ్చర్యంవేస్తుంది నేనుకూడా చెప్పి చూచినాను. "ఏమిటి మామ గారు? మీరు చేస్తున్నదంతా బాగాలేదు" అని ఆయనకు సరిపడలేదది. "నా యింటి వ్యవహారాలు, నాకు తెలుసు మీరుచెప్పాల్సిన పనిలేదు" అన్నాడు. "ఇక అంతే సుదర్శన్" ఇక ఊరుకుంటే సమయం మించిపోతుందను కొన్నాను.

ఒకరోజు

"నాన్నా! వర్షాలుచూస్తే బొత్తిగా లేవు. పంటలు సరిగా పండవు. ఈ దుబారా ఖర్చు లెందుకు నాన్నా! ఇప్పటికే ఎంతో ఖర్చ యింది. ఉన్న డబ్బు కాస్తా ఆ యింటికి తగుల బెట్టి ఏంచేస్తావు." భార్య ప్రోత్సాహంతో ఆమె

తల్లిదండ్రులుండటానికొక క్రొత్తయిల్లు క్రొత్త నమూనాలో కట్టిస్తున్నాడు.

మొదటే నామీద కోపం. అగ్నిలో ఆజ్యం పోసినట్లయింది. "ఏమిటిరా! నీవనేది! ఇల్లు కట్టిస్తే డబ్బుండదా? నీ చదువుకి ఎన్నితగుల బెట్టానే! అవేమైనా వచ్చాయి. పాపం వాళ్లుంటాము, ఒకయిల్లు యిప్పించండి అంటే కట్టించకూడదా! నీవెవడవురా అడిగేదానికి? నేను సంపాదించింది నేనేమైనా జేస్తాను. నీ యిష్టం వుంటే యిచ్చింది తిని పడుండు లేదా పో? నాకు బుద్ధులు చెప్పాల్సిన పనిలేదు." అన్నాడు.

"నాకు నెత్తిన పిడుగు పడ్డట్టయింది, భూమి బ్రద్దలై నేను నిల్చున్న ఫళంగా భూమిలోనికి పోతున్నా ననిపించింది. ఆయనపై కోపం వచ్చింది. కాని సమయం చేయిజారింది. ఆయన్నేమన్నా యిప్పుడతని ఉద్దేశ్యాన్ని మార్చలేము అక్కడుండడము కంటే వెళ్లి పోవడం మంచిదనిపించి నన్ను ఆత్మీయత, ఆదరంతోచూచే నాతల్లి పోయినపుడే ఆ యింటికి నాకు ఋణం తీరింది. అంతే ఆ రోజే యిల్లువిడచి వచ్చేసాను.

*   *   *

ఇది రామ్ నా కథ. నేనిప్పుడు నిరుద్యోగిని, నిస్సహాయుని రామ్ కళ్ళలోనుండి అశ్రువులు రాల్తున్నాయి. సుదర్శన్ ఏడ్చాడు. మిత్రులిద్దరూ కౌగలించుకొన్నారు. వాళ్ళిద్దరి మైత్రిచూచి ఆనంద బాష్పాలు రాల్చాయి మేఘాలు.

జరుగవలసినది జరుగకమానదు, సుదర్శన్ గతించినదాన్ని తలచి బాధపడకు. వాళ్లు చేసే చేష్టలవల్లనే మీ నాన్న కళ్లు తెరుస్తాడు. సువాసననిచ్చే సుగంధపుచెట్టుకూడా పాము లుంటాయని తెలుసు కొంటాడు. వాళ్లుచేసే పనులు ఒకరోజు తప్పకుండా బయటపడు తాయి. మీ నాన్న తాను చేసింది పొరపాటని నీవు చెప్పింది నిజమని గ్రహించకమానడు. అప్పుడు నిన్నాదరిస్తాడు.

చేతులు కాలిన తరువాత ఆకులు పట్టు కుంటే ప్రయోజన మేమిటి రామ్? అంత అయ్యాక తను చేసింది తప్పని తెలిసికొంటే మాత్రం ఏమిలాభం?

"అట్లనకు సుదర్శన్! జరిగేదంతా మన మంచికే! నీకు ఉద్యోగంకూడ లభిస్తుంది తెలుసా!"

"నిజంగానా" ఒకసారి ఆశ్చర్యంగా అడి గాడు.

"అవును నా బ్యాంకులోనే క్యాషియర్ పోస్టు ఖాళీ అయింది. అది నీకు లభించేటట్లు నేను చూస్తాను. ఇక వెళ్దాంపద."

అపుడే వర్షం జల్లులు పడటం ప్రారంభించాయి. "అరెరె! నీ కథలో మునిగిపోయి వర్షంకూడా రావడం గమనించలేదు. త్వరగా పద!"

"నీమేలెన్నటికీ మరువలేను" అన్నాడు సుదర్శన్. మెరుపులు వాళ్ళకు దారిచూపాయి.

*   *   *

కాలచక్రంలో మూడు సంవత్సరాలు గిర్రున తిరిగాయి. ఓ రోజు రామ్ ఆఫీసుకు రాలేదు. సుదర్శన్ రామ్ యింటికి బయలు దేరినాడు. అతని ముఖం పాలిపోయినట్లుంది. సుదర్శన్ కారణ మడిగినాడు. అతను చెప్ప లేదు. కాని నత్తిడిచేసిన మీదట చెప్పాడు.

"సుదర్శన్ ! నీకు భాధకలిగిస్తుందేమో నేను చెప్పేవిషయం!" "ఫర్వాలేదు చెప్పు" అన్నాడు."

"సుదర్శన్ ! నీవు యిల్లువిడచి వచ్చిం తరువాత, మీ అమ్మను ఆమె వైపు వాళ్ళను పట్టేవారు లేరంట. వాళ్లు ఆడిందే ఆట, పాడిందేపాట. మీ నాన్న వాళ్ళచేతి కీలు బొమ్మట. మీ నాన్నకు ఎదో మందు పెట్టా రని ప్రతీతి కలదు. ఆయన్ని వశపరచుకొని ఆస్తి అంతా వాళ్ళకు సంక్రమించేటట్టు వ్రాయించుకొన్నారట. తర్వాత ఆయన్ని లెఖ్ఖ చేసేవారు కాదట. సమయానికి అన్నం కూడా పెట్టక కుక్కకంటే నీచంగా చూసే వారట ఈ అవస్థలు పడలేక మీనాన్న యెక్క డికో పారిపోయాడట. ఇంతవరకూ ఆయన ఎక్కడున్నదీ ? తెలియదట."

"ఆ ! యింతపని చేసిందా ఆ పాపిష్టిది ! తల్లి స్థానంలో వున్నది కాబట్టి గౌరవమిస్తే యింతపని చేసిందా ! దాన్ని సర్వనాశనం జేస్తాను. ఎవడు చెప్పాడు రామ్ నీకీ విష యాలు ?"

"అదంతా మీ వూరి వాడొకడొచ్చి చెప్పాడులే ! నీవు ఆవేశ పడకు. వాళ్ళనేమీ చేయలేవు. మీ నాన్న బ్రతికి వుంటే ఆస్తి స్వాధీనం చేసుకోవడం కష్టంకాదు !"

"నన్నిప్పుడేమి చేయమంటావు" కన్నీళ్లు ఏకధారగా ప్రవహిస్తున్నాయి.

"ఛీ ! మొగవాడవయి ఏడుస్తావెందుకు. మీ నాన్నను వెదికే భారంనాది. సరే సాయంత్రం అయింది. ఇక షికారు కెళ్దాము పద" అన్నాడు రామ్.

సుదర్శన్ యాంత్రికంగా అతన్ననుసరించాడు, అతని హృదయంలో ఎన్నో వ్యథలున్నాయి. ఎన్నో ఆలోచనలు పరుగిడుతున్నాయి. నే ననుకొన్నట్లయింది. ఇక ఆయన పరిస్థితి ఎట్లా వుందో ! ఎక్కడున్నాడో ఆరోజున నన్ను వెళ్ళిపొమ్మన్నాడు. కాని ఈ రోజు నా కోసం వెయ్యి కళ్ళతో వెదుకుతున్నాడేమో! అంతా అయ్యాక కళ్లు విప్పితే వచ్చేదేముంది!"

"బాబూ ! ధర్మచెయ్యి బాబు! ఒక్క కాని బాబు"

"... ... ..."

సుదర్శన్ ఆలోచనలకు షడన్‌గా బ్రేక్ పడ్డట్లయింది. అ కంఠం పరిచిత మయిందిగా యుంది. రామ్‌కుకూడా పరిచితమే.

"ధర్మాత్ములు ! ధర్మంచేయ్యాలిబాబు !"

సుదర్శన్ రాము ఆగిపోయారు. రోడ్డు ప్రక్కన నిలబడివున్న భిక్షగాని దగ్గరకెళ్ళి పరీక్షగా చూసినారు. ఆ ముసలివాడు కూడ వీళ్ళవైపు తదేక ధ్యానంగా చూచి "సుదర్శన్" అన్నాడు గట్టిగా.

"నాన్నా" సుదర్శన్ కౌగలించుకొన్నాడు.

''నన్ను క్షమించు నాయనా ! నీవు చెప్పి నట్లు వినుంటే నేనీ దుర్గతికి పాల్పడే వాణ్ణి కాదు. నీపై ఎన్నోచెప్పారు; నిజమని నమ్మాను. వంచికులు మోసం ! అంతా మోసం చేసారు. పాపిష్టులు'' అన్నాడు అతని కళ్ళలో అశ్రువులు ఏకధారగా ప్రవహిస్తు న్నాయి. సుదర్శన్ యేమీ మాట్లాడలేక పోయాడు.

''మీరు విచారించకండి. వాళ్ళ విషయం నేను చూస్తాను'' అన్నాడు రామ్.

# తెలుగు బిడ్డ

ఎ. రామచంద్రరావు I U. C.
బి. ఎస్. సాయిప్రసాదు I U.C.

వెంట తోడులేక ఒంటిగా స్నానమ్ము
చెరువు కాల్వలందు చేయబోకు
నీకు తెలియనట్టి నీటి గుండములుండు
కలుగ మోసమచట తెలుగుబిడ్డ !

స్నానమైన పిదప చల్దిబువ్వ తినుము
కాఫి, టీలు మేలుకావు నీకు
వీలు కలుగునేని పాలు త్రాగుట మేలు
బలము బుద్ధిపెరుగు తెలుగుబిడ్డ !

పాఠములు చదువక బడిని మానితివేని
నిన్న చదువుతోడ నేటి చదువు
మన్ను కలిసిపోవు మరి కష్టమాపైన
తిరిగి చదువనీకు తెలుగుబిడ్డ !

చదువురాని యట్టి సాటి విద్యార్థిని
చిన్నచూపు చూడ చెల్లదయ్యా
విప్పి చెప్పవలయు విశ్రాంతివేళల
తెలియు నతనికెల్ల తెలుగు బిడ్డ !



—C. Veerabhadra Rao, I U C.






—B. Satyanarayana Rao, I U. C.



—R. P. Mohan Rao, I U. C.

దేశ మేదన్న చో తెలుగు దేశ మనుము
జాతి యేదన్న చో తెలుగుజాతి యనుము
వంశ మేదన్న చో తెలుగువాడ ననుము
తెలుగుకీర్తిని జాటుము తెలుగు బిడ్డ!

పాఠమందు బోధపడనట్టి విషయంబు
లర్థమెరుగ గురువు నడుగుమయ్యా
తెలిసి తెలియకున్న తెల్లమొగము వేసి
నిలిచియుండబోకు తెలుగు బిడ్డ!

దేశమనగ వేరె దివ్యవస్తువు లేదు
దేశ మీవె, నీవె దేశమయ్యా
ఘనతపొందిన నీవు కాపాడవలె సుమ్ము
దేశ గౌరవంబు తెలుగు బిడ్డ!

పుస్తకముల నెపుడు పూవుబోలిక చూడు
చింపబోకు మురికి చేయబోకు
పరుల పుస్తకముల నెరువు తెచ్చితివేని
తిరిగియిమ్ము వేగ తెలుగు బిడ్డ!

ANDHRA LOYOLA COLLEGE LIBRARY VIJAYAWADA

# ఆంధ్రదేశమునందలి ఖనిజసంపద

షేఖ్ అబ్దుల్ జబ్బార్, II B. Sc.

"రాళ్ల సీమ కాదు
రతనాల సీమ మన రాయలసీమ"

ఆధునిక యుగమందు అనేక దేశములు పారిశ్రామిక పురోగమన మను పథమున పయనించుచున్నవనిన నా యా దేశములందలి ఖనిజ సంపదలను సద్వినియోగము జేసి కొనుటయు నొక కారణము. "అంగడిలో నన్నియునున్నవి: అల్లునినోటిలో శనియున్న" దన్నసామెత మన దేశమునకు ముఖ్యముగ మన రాష్ట్రమునకు వర్తిల్లును.

ఆంధ్ర దేశమున దొరకని ఖనిజములు చాల తక్కువ. నవీన భూగర్భ శాస్త్రజ్ఞుల యంచనా ననుసరించి వివిధ రకములైన ఖనిజములు మనగడ్డనుండి వెలువడవలసి యున్నవి. చారిత్రాత్మకమైన దృష్టితో జూచిన మన రాష్ట్రము సుప్రసిద్ధము. సుప్రసిద్ధ వీరుడైన నెపోలియను ఖడ్గమునకు కాంతిని ప్రసాదించిన 'పిట్'వజ్రము, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'కోహినూర్' వజ్రము తెనుగు నాట పుట్టినవే.

మన యాంధ్ర భూమి ఖనిజ సంపద యపారమైనది. ముఖ్యమైన ఖనిజాలలో మచ్చునకు మనమిచ్చట కొన్నింటినిగూర్చి చర్చింతుదము.

<u>బంగారం:-</u> ఇది ఖనిజాలలోనెల్ల శ్రేష్ఠమైనది; ఇది అనంతపురం జిల్లాలోని రాంగిరి వద్ద, కర్నూలు జిల్లాలోని పయిడిరాయివద్ద గుత్తిలోను, బళ్ళారియందలి జగ్గల గూడు సమీపాన లభించుచున్నది. మన తెనుగునాట బంగారపు గనులు మిక్కిలిలోతున దాగి యున్నవి. తగిన పరిశోధనలు చేయించుట మనవారివిధి. ఒక్క అనంతపురం జిల్లాలో

మాత్రము కొన్ని వేల ఔన్సుల బంగారంతీసిరి. బంగారమునుగూర్చి వర్ణించుట దీపపు సాయముతో సూర్యుని చూపడము వంటిది.

__అభ్రకము:-__ అభ్రకమునకు పుట్టినిల్లు మన భారతదేశము. ప్రపంచంలో ఉత్పత్తిఅగు మైకాలో 75% మన దేశములోనే దొరుకును ఒక్క బీహారు రాష్ట్రముతప్ప అభ్రకోత్పత్తిలో మన తెనుగుదేశమునకు సాటిరాగల రాష్ట్రమేదియును లేదు. నెల్లూరుజిల్లా మైకా గనులకు ప్రసిద్ధి. గూడూరు, రాపూరు, మరియు ఆత్మకూరు తాలూకాలలో యీ ఖనిజమును విస్తారముగ త్రవ్వి శుభ్ర పరచుచున్నారు. విశాఖ పట్టణము జిల్లాలోకూడ అభ్రకము అక్కడక్కడ దొరుకుచున్నది. సర్ థామస్ హాలెండు దొర తాను వ్రాసిన "Mica deposits of India" అను గ్రంధమునుబట్టి కృష్ణా జిల్లాలోని తిరువూరు తాలూకాలో పెన్న, సువర్ణముఖి నదుల ఒండలి మట్టిపొర క్రింద ఈ ఖనిజము దాగియున్నట్లు తేటతెల్లమయినది. అభ్రకమును "కాకి బంగారము" అని వ్యవహరించెదరు. పారిశ్రామికోద్యమములో బంగారముకన్న కాకి బంగారపు సహకారమే అధికముగానున్నది. అబ్రకపు ప్రయోజనములుమనకు తెలియును. ముఖ్యముగా వేడిమిని, విద్యుచ్ఛక్తిని నిరోధించగల శక్తి గలది. అధికోష్ణములో పలుచటి రేకులుగా విడిపోగలదు. దీనిని ఎలక్ట్రిక్ డైనమోలలోను, ట్రాన్సుఫార్మరులలోను వాడెదరు. గ్రాంఫోన్, టెలిఫోన్, మైక్రోఫోన్, విమాన నిర్మాణములో నిదియత్యవసరము.

__మాంగనీసు:__ ఇయ్యది మన్నువలె నల్లగా నుండును. విశాఖజిల్లాలోని కొడూరు, రామభద్రాపురము, చింతవలస, గర్భం, చీపురుపల్లి గ్రామాలలో విస్తారముగా లభించుచున్నది. ఒక్క గర్భంవద్ద మాత్రమే పదిలక్షల టన్నుల మాంగనీసు వుండట. కావున ఈ 'గర్భం' మాంగనీసు నకు గర్భమనజెల్లును. కర్నూలు జిల్లాలోని రుద్రవరము, బనగాని పల్లెలలోను, బళ్లారిలోని తెలగికొండల ప్రాంతములలోను ఈఖనిజము లభ్యమగును. మరతుపాకులు క్రషింగ్ మెషీనులు. ఫిరంగులు. డ్రైబాటరీలు, ఎలక్ట్రిక్ సెల్స్ మొదలగు వానిని తయారు చేయుటకు ఈ ఖనిజము ముఖ్యావసరము. పలువిధములైన రసాయనిక ద్రవ్యములు ఎరువులు దీనిచే తయారగును. ఈ ఖనిజమునకు మన తెనుగు దేశములో ఒక్క పరిశ్రమ శాలయైన లేదు. దీనిని ఎగుమతిజేయుటదప్ప ఉపయోగించుటకు మన ప్రభుత్వమునకు తెలియదేమో!

__గ్రాఫైటు:__ దీనినే మెరుగుడుమన్ను అందురు. ఇది నల్లగా మెత్తగానుండు అచ్ఛమైన కర్బనము. తూర్పుగోదావరి జిల్లాలోని చోడవరము, పోలవరమువద్ద, పశ్చిమగోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెములోను, భద్రాచలము చుట్టుపట్లను బెజవాడ ప్రాంతములలోను విశాఖపట్టణము కొండలలోను ఈ ఖనిజము ఎక్కువగా లభించుచున్నది. గ్రాఫైటు ఎంత వేడిమినైనను భరించగలదు. పెన్సిల్సు, రంగులు, స్టౌపాలీషు మొదలగు వానియందు గ్రాఫైటు నుపయోగించుదురు. గ్రాఫైటును మనవారు సద్వినియోగ పరుచుకొను సూచనలు లేవు.

__బరైటీస్:__ దీనిని సామాన్యముగ ముగ్గురాయి అని పిలుతురు. రశాయనిక శాస్త్రజ్ఞులు

"బేరియం సల్ఫేటు" అందురు. ఇది తెల్లగా బరువుగా నుండును. అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలోను కర్నూలు జిల్లాలోని ద్రోణాచలం వద్దను, కడపలోని పులివెందుల దగ్గర ఈ ఖనిజ మపారముగా లభ్యమగును. పూత రంగుల పరిశ్రమలకు కాగితము, వస్త్రములు, నయోనీలియము, అచ్చుసిరాలు 'లితోఫోన్' సిరా, కృత్రిమపు దంతములు మొదలైనవానికి, చీట్లపేకకు నునుపుదనము కలిగించుటకు కిరసనాయిలు మొదలగు నూనెలను పరిశుభ్రము చేయుటకు ఈ ఖనిజ మత్యవసరము. కలకత్తాలోని పెద్దపెద్ద రంగుల పరిశ్రమశాలలు రాయలసీమలోని బరైటిన్ కోసము వేచుకొని యుండును. ఇటువంటి అమూల్యమైన ఖనిజోపయోగార్థమై తగిన పరిశ్రమలు స్థాపించుట మన విధి.

ఆస్బెస్టాస్ : తెనుగులో దీనిని రాతినార యని వ్యవహరింతురు. ఇది చిత్రమైన ఖనిజము. వేడిమిని నిరోధించగలదు. ఇది పట్టువలె మెత్తగాను గట్టిదనమును కలిగియుండును. కర్నూలు జిల్లాలోని లింగాల, కడప జిల్లాలోని బ్రాహ్మణపల్లి, ఇప్పట్ల, చిన్నకూడాల, వెలిదండ్లవద్ద యీ ఖనిజము కొన్ని వేల టన్నులున్నదని భూగర్భ శాస్త్రజ్ఞుడు వే "కాల్సస్" యున్నాడు. ఎలక్ట్రిక్ మోటారు పరిశ్రమలలో అగ్నిప్రమాదములలో ధరించు వస్త్రములు దీనిచే తయారగుచున్నవి. త్రాళ్ళు, కాగితములు, అట్టలు తయారు చేయుటలో రాతినార లపారముగా వాడుచున్నారు.

బొగ్గు:- బొగ్గు లేనిదే పరిశ్రమలు లేవు. దీని అవశ్యకము మనకందరికి విశదమే. గోదావరి ప్రాంతములో, లింగాలలో తోట్లపల్లి, బెడమూరు మొదలగుచోట్ల నవీన శాస్త్రజ్ఞులయభిప్రాయమును బట్టి మొత్త మీ ప్రదేశములనుండి '500' లక్షల టన్నుల బొగ్గు తీయవచ్చునని యంచనా, ఆహా! మన భూమి యెంత యమూల్యమైనది! ఆవిరి యంత్రములకు బొగ్గులేనిదే గడవదు. గ్గిజరిను, కోలుతారు, సింథెటిక్ పెట్రోలు చేయుటకు బొగ్గుపయోగపడుచున్నది. ఈ ఖనిజ పరిశోధన విశిష్టమైనది. అన్నిపరిశ్రమల కాలవాలమైన బొగ్గు మట్టిక్రింద మరుగు పడియుండుట శోచనీయముగదా!

ఇనుము:- ఆంధ్ర భూమిలో ఇనుము లేని ప్రదేశము లేదన్న అతిశయోక్తికాదేమో. ఒంగోలు నందలి పేర్నమెట్ట బళ్ళారిలోని సాందీరు కొండలు ఇనుమును విస్తారముగా కలిగియున్నవి. కడప కర్నూలు జిల్లాలలో అనంతపురం జిల్లాలోని కైవేరు, నెల్లూరు జిల్లాలోని గుండ్లకమ్మ ఇవన్నియు ఇనుము దొరుకు ప్రదేశములే. గోదావరి జిల్లాలోని ఇసుక రాతినేలలో ఇనుమున్నటుల కనుగొనబడినది. విశాఖపట్టణం జిల్లా అంతట హేమటైటుజాతి ఇనుమున్నది. పారిశ్రామిక పురోభివృద్ధికిది వెన్నెముకవంటిది.

సీసము :- కడపజిల్లాలోని బాజీపేటదగ్గర విస్తారముగా లభించును. ఆంధ్రదేశములో మరెక్కడనున్నట్లు పరిశోధనల మూలమున తెలియలేదు. పాత్రలు, అనేక మిశ్రలోహములు తయారుచేయుటకిది నుపయోగముగా నుండును.

రాగి:- ప్రతివ్యక్తి కందుబాటులో నుండి వాడుకలోనున్న ఖనిజము. నెల్లూరు జిల్లా

లోని ఉదయగిరి, పామూరు తాలూకలోని గరిమనిపెంటు వద్ద లభించుచున్నది. బళ్ళారి జిల్లా నందలి రాగి కొండలలో సిద్దప్పకొండ వద్ద కడప జిల్లా నందలి నల్లము కొండనందు కర్నూలులోని గుమ్మకొండవద్ద సోంపల్లిలోను గుంటూరు జిల్లాలోని గుంటుపల్లి సమీపమున రాగిగనులున్నవి. రాగి ప్రతి పరిశ్రమకు ముఖ్యావసరము. యుద్ధనావలు లోకోమోటివ్ ఇంజినులు ఎలక్ట్రిక్ తీగలు, కంచు, ఇత్తడి మొదలగువానిని తయారుచేయుట కుపయోగింతురు. రాగిలేనిదే విద్యుచ్ఛక్తి సరఫరా లేదు. దీనికై ప్రత్యేక పరిశ్రమలు నెలకొల్పవలసినది.

<u>వజ్రములు:-</u> శతాబ్దాల తరబడి వజ్రోత్పత్తికి మన తెనుగు దేశము మిక్కిలి ప్రఖ్యాతి వడసినది. పందొమ్మిదవ శతాబ్దాంతము వరకు మన తెనుగు దేశము చాలా దేశములకు వజ్రముల నెగుమతిచేసెడిది. 1632–77 మధ్య కాలమునందు మన దేశమునకు వచ్చిన 'టవర్నియర్' 'మార్షల్ హెరావర్ట్' ఆంధ్ర దేశపు వజ్ర పరిశ్రమ అతి వైభవముగా జరుగుచుండెడిదని వ్రాసినారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకాలోని కీళ్ళూరు వద్ద 8–10 శేర్ల బరువుగల వజ్రములు తీసేవారు. అనంతపురం జిల్లాలోను వజ్రకరూరు వద్ద కంగనపల్లివద్ద, కర్నూలుజిల్లాలోని తుగలి, ప్యాపలి, గుడనురాల మొదలగు ప్రదేశాలలో వజ్రపుపరిశ్రమ స్థాపించుట కనుకూల పరిస్థితు లున్నవి.

ఇంక ఫాస్ఫేట్లు, కార్ట్రైట్, కొలైన్ బ్రాక్సైటు, అంటమన్, బ్రాక్సైటు, చలువరాళ్లు, పలకరాళ్ళు ఇవన్నియు మనరాష్ట్రమునం దున్నవి.

మన రాష్ట్రాభివృద్ధికి ప్రోదిచేయుట మన విధి. ఆంధ్రరాష్ట్రము ఖనిజసంపద పోషణలో తల్లిలేని బిడ్డను పోలియున్నది. నేలలో దాగియున్న ఖనిజములు నిర్జీవములైయున్నవి. వీని నన్నిటిని పురస్కరించుకొని మన ఖనిజసంపద నొక్కసారి యవగాహన మొనర్చుకొని వానిని సద్వినియోగ పరుచుకొన్నచో భవిష్యత్కాల మందు పురోభివృద్ధికి రాగలము.

తలిదండ్రుల్ ఒలె దప్పులోగొనుచు వాత్సల్యంబునం బ్రోతు! నె
చ్చెలియంబోలె సుధామయోక్తులను మా సేమంబెరింగింతు; కే
వల ధర్మప్రభువట్లు నీ ప్రజల యిబ్బందుల్ దొలగింతు; ని
న్నెల మిం గొల్వమి మాయభాగ్యదశగాదే భక్తచింతామణీ!

# వేమన - తత్వవేత్త

గారపాటి నాగభూషణరావు, B. Sc. (Final) M.P.C.

తెలుగు సాహిత్య చరిత్రలోను, భారత తత్వశాస్త్ర పరిణామములోను యోగి వేమనకు ప్రముఖస్థానమున్నది. వేమనపద్యాలు తెలియని పండితుడు కాని పామరుడుకాని ఆంధ్రదేశములో లేడనుట అతిశయోక్తి కాదు. వెనా వేమన్నను అర్థముచేసుకొన్నవారు చాల తక్కువ. పాఠకులతో సంప్రదాయసిద్ధంగా వస్తున్న అలసత్వం, వారిలో జీర్ణించిపోయిన చాందసత్వం, కవి తనసిద్ధాంతాలను క్రమబద్ధంగా చెప్పకపోవడం, ఈ కారణాలవల్ల వేమన కవిత్వంపట్ల నిర్లక్ష్యం ప్రబలిపోయినది. కాని వేమననుగూర్చి వివిధ కర్తలు వివిధముగా తమ అభిప్రాయములను వెలిబుచ్చినారు. ఆయన సిద్ధాంతాలకు అపార్థమిచ్చే, కవితను పాడుచేసే వేరువేరు పాడుపదాలను ఆయన పద్యములలో చేర్చినారు. ఆయన కవిత్వము మరుగుపడడానికి మూడు కారణాలు కలవు. ఒకటి కులమతాతీతమైన ఆయన మానవతా దృక్పథము. రెండు మానవులంతా సోదరులేననే ఆయన సందేశము. మూడు నిత్యనూత్నంగా, సరళంగా సూటిగా మనసుకు నాటుకునేటట్లు ఉండే ఆయన కవిత్వము.

వేమన కొండవీడు రెడ్డిరాజులకు చెందినవాడు. వేమనతల్లి లక్ష్మాంబ. తండ్రి కేశవుడు. వేమన తనది కొండవీడని చెప్పుకొనినాడు.

> "ఊరు కొండవీడు కునికి పశ్చిమవీధి
> మూగచింతపల్లె మొదటియిల్లు
> ఎట్టిరెడ్డి కులమదేమని తెల్పుదు."

వేమన రాయని భాస్కరుడు, పాల్కురికి సోమనాధునికి సమకాలికుడు. ఇతనినిగూర్చి

శరభాంక రాజశేఖరుని నాగ ఖండములో ప్రస్తావన కలదు. వేమన చిన్నతనమున చెడుగా తిరిగెడివాడని ప్రతీతి. ఇతడు సాని కొంపల వెంట తిరుగుచుండెడివాడట.

ఇతని వదిన నరసాంబ. ఇతనికి వ్యభిచారముమీద విరక్తి కల్గునట్లు చేసినది. మరియు అంబికా శివయోగివద్ద జ్ఞానియగునట్లు చేసినది. అంబికా శివయోగి వేమనకు గురువని ప్రతీతి.

"ఆదిమూలమందు అంబికా శివయోగి
మూలగురుడు ముక్తిజూపె."

వేమన తన జీవితములో కష్టసుఖములు, కలిమి లేములు అనుభవించినాడు. "కుక్క యిల్లు జొచ్చి కుండలు వెతుకుట జూచినాడు' పండినచేనులో పల్లేరుగాయలు త్రొక్కినాడు "కుండ చిల్లిపడిన గుడ్డదోపవచ్చు" అను సంసారపు నాజూకు చూచినాడు. ఆంధ్రదేశమంతయు తిరిగి కొన్ని మఠములను స్థాపించినాడు. అద్వైతమును తాననుసరించి యోగ సాధనగా అందలి తత్వమును గ్రహించి ప్రచారము చేసినాడు. ఇతనికి శిష్యులు యిప్పటికిని కటార్లపల్లెలో కలరు. ఇచ్చటనే వేమన సమాధియైనాడని ప్రతీతి. ప్రతి సంవత్సరము చైత్ర శు॥ నవమికి తిరునాళ్ళు జరుగును.

వేమన చెడుగా తిరిగినవాడు.
"ఆడుదానిచూడ అర్థంబుచూడ
బ్రహ్మకైన రెత్తు రిమ్మతెగులు"

భోగమువారిగానము, అభినయము చూసి పరవశుడైనాడు. కాని వేమన వేదములు గుర్తు తెచ్చుకొని ముక్తి నందినాడు.

వేమనకు సంగీతమందు అభిమానము చాల ఎక్కువ. తమ ఆస్థానమునకు, ఇళ్ళకువచ్చు సంగీతవిద్వాంసులసంగీతం వినుచుండెడివాడు.

గంగాధరుడే దైవము, సంగీతమే చెవులకింపు అనినాడు. "విద్యలోపల నీతియు వాయిద్యంబులోన వీణ" అన్నాడు. కవిచౌడప్పకు కాంభోజరాగమే విధముగా యిష్టమో ఇతనికి తోడిరాగముమీద అభిమానము.

"దున్నపోతునకు తోడిరాగమేల"

వేమనకు పెండ్లియైనట్లును, పుత్రులుకూడ నున్నట్లును వినికిడి. కాని భార్యమీదను పుత్రులమీదను విరక్తి చెందినాడు.

ఒకప్పుడు భార్యప్రేమకు ముగ్ధుడైనాడు.

ఇట్లు "ఇంటియాలి విడచి యిల జారకాంతల
వెంట తిరుగువాడు వెట్టివాడు,
పంటచేను విడచి పరిగేరినట్లు—కాని

వేమన సంసారమును కొందఱు చెడగొట్టినారు వేమనకు కోపము మెండు అందువల్ల భార్యపై అగ్గిరాముడైనాడు.

"వరుడు చక్కనైన వజ్రాలగనియైన
తళుకు మెఱుపువంటి తత్వమున్న
అన్యపురుషవాంఛ ఆడుదానికినుండు"

—అని విసుగు చెందినాడు. భార్యకు స్వాతంత్ర్యమీయరాదని యితని సిద్ధాంతము.

"మాటవినని యాలుమగనికి మరగాలు"
అలివంచలేని అధమత్వమునకుండ

వెనుకవంతు ననుట వెట్టితనను
చెట్టుముదరనిచ్చి చిదిమినపోవునా" అని

భార్యను నానాహింసలు పాలుచేసినాడు. ఆమెయు వీరత్వముకల సంసారమునుండి పుట్టి పెరిగినది కనుక ఇతనిని ప్రతిఘటించినది అందువల్ల.

"వాడకురికి తిట్టు వలదన్న మొఅపెట్టు
ముందు మగనితిట్టు ముసుగుబెట్టు
గడుసురాలు మగని గంపబెట్టముగా!

వేమనకు సంతానమందును సుఖముగా పరిణమించినట్లు కనపడదు.

"చండాలుడొకడుపుట్టి చంపును వేమా"

కొడుకులు పెద్దవారగుటచే

"ధనము లేని సుతులు తప్పుల నిడుదురు
ధనము లేని పత్ని తాకరాదు" అని

చెప్పినాడు వేమన ఉదారస్వభావుడు. దానకర్ణుడు. అన్నదాన మనిన యితనికి అభిలాషమెండు. తనవద్దనేదియున్నను దానము చేయుచుండెడివాడు..

"పేదల సేవయే పెరుమాళ్ళ సేవ"యనినాడు
"దానమిచ్చినపుడె తనకు దక్కె"

ఇతడు బీదవాడగుటచే హేమతారక విద్య నభ్యసించి పేదలకు దానముచేయుచుండెడివాడు.

వేమన తత్త్వవేత్త, కాని వేమన ఏ గురువు వద్దను వేదాధ్యయనముగాని గీతాపారాయణముగాని చేసి ఎఱుగడు. కాని వానిమీద అభిమానము మెండు.

"వేదవిద్యలెల్ల వేశ్యలవంటివి
భ్రమలబెట్టి మోక్ష కామిని ముక్తి మార్గమునుంచి వేరుచేస్తాయి" గ్రంథ జ్ఞానము ఇతనికి లేదు కాని జిజ్ఞాసా జ్ఞానమే యితని సిద్ధాంతాలకు మూలము. కాని

"వేదాతీతుడు వేమనసుమ్మా,
వేమన వాక్యము వేదము సుమ్మా!"

వేమనకు ఆటవెలది పద్యములన్న యిష్టము. ఇతడు మూడు పంక్తులను అచ్చతెనుగులో దృష్టాంతముతోసహ వ్రాసి నాల్గవపాదమున మకుటము జేర్చినాడు మన అంతరాత్మలను మేల్కొలిపేవిధముగా చెప్పుతాడు. ఆయన వచించే ప్రతి పదములోను చిత్తశుద్ధితో కూడిన విశేష జీవితానుభవము కన్పట్టుతుంది. శాస్త్రీయమైన సిద్ధాంతాలు జీవితాన్ని ఎలా నాశనం చేస్తాయో విశదీకరించినాడు.

వేమన సర్వమత సమానత్వము కావలెనను వాడు. ఈశ్వరసందర్శనమే జీవుల పరమార్థమని ఇతని సిద్ధాంతము

శివునియందు యితనికి నమ్మకం కలదు

కంటి మంటచేత కాముని దహించి
కామమునకు కడకు గౌరికూడె
ఎట్టివారినైన బట్టు ప్రారబ్ధము

విష్ణువుకన్న శివుడు గొప్పవాడని వాదించు శైవునితో ఒక మారుఇట్లనినాడు.

"కొడుకును బ్రతికించుకొనలేదు శంభుడు
దేవతాంతరములు దీననె కనిపించునె"



Final B. Sc. (Maths., Physics, Chemistry) Section – I



Final B. Sc. (Maths., Physics, Chemistry) Section – 2



Final B. A. (History, Economics, Politics & Math., Economics, Politics)



Final B. Com.



III B. Sc., CBZ




Illustration by C. Ramana Frasad, II U. C.

బ్రహ్మయే ఈ జగత్తుకుమూలమని చెప్పటతో వేమన వేదాంత అభిప్రాయములతో అంగీక రించినాడు

"పనులవన్నె వేరు పాలేకవర్ణమే
పుష్పజాతివేరు పూజయొకటి
దర్శనములువేరు దైవంబదొక్కటే

పాలు పెరుగువెన్న ... నేయి జున్ను వెన్ని యైన జూడపాలె పాల వంటి కులము బ్రహ్మంబు." ఈ జగత్తుఅంతా మాయ అని వేమన మతము. సర్వమత సమత్వము కావలె నను సిద్ధాంతము వేమనది.

"కుండ కుంభమన్న కొండ పర్వత
మన్న ఉప్పు లవణమన్న నొకటిగాదె?
భాషలిట్లే వేరు పరతత్వ మొక్కటే"

అంటాడు. వేమన,

ఆ కాలమందున్న వారివెకాక తరతరాల వారికి వ్యతిరేకమైన మార్గాన్ని వేమన అనుస రించి, ఆచరించినాడు. ఆయన కొత్తతరహా నీతి సూత్రాలను సృష్టించినాడు. ఆయన అచంచల మానవతావాది, స్వీయానుభవము ద్వారా ఆధ్యాత్మికోన్నతిని సాధించినవాడు కనుక వేమన మతగ్రంధాలను, లేక మత సూత్రాలను ఆయన లక్ష్య్య పెట్టలేదు.

ఆనాడు మతంపేరుతో కొనసాగుతున్న వర్ణవ్యవస్థను, అంటురానితనమును, పశుబలి, ఉపవాసము, తీర్థయాత్రలు, మొదలైన కర్మ కాండలను నిష్పక్షపాతంగా విమర్శించినాడు. లోకానికి మార్గదర్శకుడైనాడు. విగ్రహారాధన, మ్రొక్కుబడులు మొదలైన విషయములను కూడా విమర్శించాడు.

కనుకనే ఉపవాసినిగూర్చి

"కూడుబెట్టుకున్న కుక్షిలో జఠరాగ్ని
భక్షణముచేయు గుక్షిమలము
కూడివిడిచి మలము కుడుచురా
యుపవాసి" ... ...

తీర్థయాత్రలనుగూర్చి

"సకల తీర్థములగు సకలయజ్ఞంబుల
తలలు గొరుగకున్న ఫలములేదు
మంత్రజలముకన్న మందలి జలమెచ్చు"

మరియు

తిరుమలకుబోవ దురకదాసరికాడు.
కాసికేగ బందిగజముగాదు
కుక్క సింగమగునె గోదావరికిపోవ ...

విగ్రహారాధననుగూర్చి

రాతి బొమ్మకేల రంగైన వలువలు
గుళ్ళుగోపురములు కుంభములును
కూడుగుడ్డ తాను కోరునాదేవుడు. అని

సహేతువుగా వివరించినాడు.

వర్ణ వ్యవస్థపై

"మాలవానిజూచి ఏల నిందింపంగ
పాటిలేనిమాట పలుకులెగద
వానిలోన బలుకు వానికులంబేది"

కులమును అధికారమును తూయుటకు త్రాసు లేదని నాడు. ఆ విధముగానే పూజకంటె చిత్తశుద్ది ఏ విధముగా ప్రధానమో, అట్లే కులముకన్న గుణశీలములు ప్రధానమని వేమన వాదము. హిందూ మతము సమైక్యమై శక్తి

బ్రహ్మయే ఈ జగత్తుకుమూలమని చెప్పుటతో వేమన వేదాంత అభిప్రాయములతో అంగీకరించినాడు

"పసులవన్నెవేరు పాలేకవర్ణమే
పుష్పజాతివేరు పూజయొకటి
దర్శనములువేరు దైవంబదొక్కటే

పాలు పెరుగువెన్న ... నేయి జున్ను వెన్నయైన జాడపాలె పాలవంటికులము బ్రహ్మంబు." ఈ జగత్తుఅంతా మాయ అని వేమన మతము. సర్వమత సమత్వము కావలెనను సిద్ధాంతము వేమనది.

"కుండ కుంభమన్న కొండ పర్వతమన్న ఉప్పు లవణమన్న నొకటిగాదె?
భాషలిట్లు వేరు పరతత్వ మొక్కటే"

అంటాడు. వేమన,

ఆ కాలమందున్న వారివెకాక తరతరాల వారికి వ్యతిరేకమైన మార్గాన్ని వేమన అనుసరించి, ఆచరించినాడు. ఆయన క్రొత్తతరహా నీతి సూత్రాలను సృష్టించినాడు. ఆయన అచంచల మానవతావాది, స్వీయానుభవము ద్వారా ఆధ్యాత్మికోన్నతిని సాధించినవాడు కనుక వేమన మతగ్రంధాలను, లేక మత సూత్రాలను ఆయన లక్ష్యపెట్టలేదు.

ఆనాడు మతంపేరుతో కొనసాగుతున్న వర్ణవ్యవస్థను, అంటురానితనమును, పశుబలి, ఉపవాసము, తీర్థయాత్రలు, మొదలైన కర్మకాండలను నిష్పక్షపాతంగా విమర్శించినాడు. లోకానికి మార్గదర్శకుడైనాడు. విగ్రహారాధన, మ్రొక్కుబడులు మొదలైన విషయములను కూడా విమర్శించాడు.

కనుకనే ఉపవాసినిగూర్చి

"కూడుబెట్టుకున్న కుక్షిలో జఠరాగ్ని
భక్షణముచేయు గుక్షిమలము
కూడివిడిచి మలము కుడుచురా
యుపవాసి" ... ...

తీర్థయాత్రలనుగూర్చి

"సకల తీర్థములగు సకలయజ్ఞంబుల
తలలు గొరుగకున్న ఫలములేదు
మంత్రజలముకన్న మందలి జలమెచ్చు"

మరియు

తిరుమలకుబోవ దురకదాసరికాడు.
కాసికేగ బందిగజముగాదు
కుక్క సింగమగునె గోదావరికిపోవ ...

విగ్రహారాధననుగూర్చి

రాతి బొమ్మకేల రంగైన విలువలు
గుళ్ళుగోపురములు కుంభములును
కూడుగుడ్డ తాను కోరునా దేవుడు. అని

సహేతువుగా వివరించినాడు.

వర్ణ వ్యవస్థపై

"మాలవానిజూచి ఏల నిందింపంగ
పాటిలేనిమాట పలుకుటె గద
వానిలోన బలుకు వానికులంబేది"

కులమును అధికారమును తూయుటకు త్రాసు లేదని నాడు. ఆ విధముగానే పూజకంటె చిత్తశుద్ధి ఏ విధముగా ప్రధానమో, అట్లే కులముకన్న గుణశీలములు ప్రధానమని వేమన వాదము. హిందూ మతము సమైక్యమై శక్తి

# ఏది శాశ్వతం?

వి. వి. సారథి, II B. Sc.

ప్రణయంలో పుట్టిందీ
ప్రళయంలో కలిసిందీ
అదియే మది కనురాగం
తుదకదియే వియోగం

    కుదిరిందీ దృఢమైత్రి
    బెదరిందీ కాళరాత్రి
    వదలిందీ విరోధాస్త్రం
    చెదరిందీ చిరమైత్రి

ఎచ్చటనో విరహగీతి
అచ్చటనే ప్రాణభీతి
తొలిలో నది సంతోషం
కలిగె మరల సంతాపం

    ఎచ్చటనో శిశు రోదన
    అచ్చటనే యాక్రందన
    తొలిలో నది సల్లాపం
    మలిలో నది విలాపం

జననం ధనంలో
జననం కరువుతో
ఆనందం అరక్షణం
తనువే యశాశ్వతం

    చెలికంకణ నిక్వాణం
    వలపుల వీణారావం
    మృత్యుఘంటికా నాదంలో
    మిళిత మౌను క్షణంలో

అట్టి యీ ప్రపంచంలో,
గతుకుల బ్రతుకంతా
వెతలతోనె వెళ్ళబుచ్చి
ఫలితమన్న దేమిలేక
తొలగిపోవు నొక జీవి

    అందినదాని లోనందంజూచి
    పొందుచు సౌఖ్యం డెందమందున
    తన్వుకల్గినంతకాలం
    తన్వినొందు నొక జీవి

ఆశలతోనె జీవిస్తూ
ప్రశాంతి దానికెరగావిస్తూ
భావి జీవితం కూల్చుకొని
వీగిపోవు నొక జీవి

    పరులకొరకై పాటుపడి
    వారికొరకై తన్వువీడి
    తరతరాలు నిలచియుండే
    కీర్తినొందు నొక జీవి

త్యాగశీలి మరణించిగ
గగనతార రాలెభువికి
స్వార్థపరుడు తన్నువీడగ
ఆరిపోయెను గుడ్డిదీపం

    చిగురాకుల కౌగిలిలో
    సుగంధాలు విరజిమ్మ
    చేరిందీ ధరణి యొడికి
    మరులుకూర్చి యొక పుష్పం

# మంచు మనిషి

నాయని సత్యనారాయణరావు, II B. Sc.

విశాలమైన హిమాలయ పర్వతప్రాంతాల్లో తిరుగాడుతూవుండే ఓ విచిత్రమైన జీవిని గూర్చి మీ రెప్పుడైనా విన్నారా? ఆ జీవికి మనిషిలో వున్నపోలికలు చాలాకాలంనుంచి శాస్త్రజ్ఞుల్ని కలవరపెడుతున్నాయి: చాలా మంది వూహిస్తున్నట్లు అది ఏదైనా ఎలుగుబంటా? లేక కోతి కావచ్చునా? అదీకాక అంతా కల్పితమేనా? లేకపోతే పరిమాణ శాస్త్రప్రకారం శాస్త్రజ్ఞులు వెదుకులాడే—నరుడికీ వానరానికీ మధ్యదశలో వుండే జంతువా?

ఈ చిత్రజీవిని ఆ నిర్జనపర్వత ప్రాంతాల్లో నివసించేవారు 'యేతి'–'షూకాప్' –'మిగో' 'కాంగ్–మి' మొదలుగాగల పేర్లతో వ్యవహరిస్తూవుంటారు. సామాన్యంగా అందరికీ తెలిసింది "యేతి" అన్న పేరు. ఆ ప్రాంతీయులందరికీ యీ "యేతి"ని గూర్చి కొన్నివందల సంవత్సరాలనుంచి తెలుసు. కాని 1887వ సంవత్సరందాక ఆ "యేతి" పశ్చిమ దేశాల వారికి తెలియకుండానే వుండిపోయింది!

కర్నల్ వాడెల్ అనే ఒక బ్రిటిషు పర్వతారోహకుడు ఒకరోజున హిమాలయాలలోని మంచుమైదానంలో నడుస్తూవున్నాడు. హఠాత్తుగా అతడికి చిత్రమైన అడుగుజాడలు కన్పించాయి. అవి ఓ మహాకాయుడి పాదాలగుర్తుల్లా వున్నాయ్ అదీ—నిశ్శబ్దంగా, నిర్జనంగా, నిర్మానుష్యంగావుండే హిమాలయా సానువుల్లో—అందునా ఆ పాదాలకు పాదరక్షలుగానీ మరే విధమైన తొడుగులుగానీ లేనేలేవు!

మరో పంథొమ్మిదేళ్ళ తరువాత మరో పర్వతారోహకుడు "యేతి" అడుగుజాడలు చూశాడు. ఈసారి అడుగుజాడలు మాత్రం

చూడటమేకాదు; సాక్షాత్తు ఆ విచిత్రజీవినే చూశాడు; ఒళ్ళంతా జుట్టుతో కప్పబడి రెండుకాళ్ళమీదే నిలబడ్డ ఆ మహాకాయం అతనినుండి దూరంగా, పొదలవైపుకు, మంచు మీదుగా పరుగెత్తి అదృశ్యమైపోయింది.

మరి కొంతకాలం గడిచేసరికి చాలామంది పర్వతారోహకులు, నూతనస్థల సందర్శనాభిలాషులూ 'యేతి' ని చూశారు. ఒక్కోసారి అది అడవుల్లో అదృశ్యమైపోతూ కన్పించేది. ఒక్కోసారి మంచుమైదానాలమీద నడుస్తూ వంగి దుంపల్నీ, వేళ్ళనూ తవ్వుతూవుండేది. ఆ విచిత్రజీవికి "భయంకరమైన మంచుమనిషి" అన్న పేరు నిలిచిపోయింది.

1948 సంవత్సరములో "ప్రొన్టిన్, థార్బర్గ్" అనే పేర్లుగల యిద్దరు నార్వే దేశస్థులు 'యేతి' అడుగుజాడలను కొంతదూరం వెంబడించారు. అకస్మాత్తుగా వాళ్ళను రెండు ఎత్తుగా భయంకరంగావున్నా రెండు కాళ్ళ జంతువులు యెదురొక్కొన్నాయ్. ఆ జంతువుల శరీరమంతా అసహ్యాకరంగా జుట్టు మొలిచి వుంది. వాళ్ళిద్దరూ ఆ రెంటిలో ఒకదాన్ని గుజ్జాలనుపట్టే కట్టుతాడు మెడకువేసి పడదామని చూశారు. కాని ఆ భయంకరప్రాణి ప్రొన్టిన్ మీద పడి అతని చేతిని క్రూరంగా గాయపరిచింది. ప్రొన్టిన్ మిత్రుడు వెంటనే తన తుపాకీ పేల్చి వాటిని భయపెట్టి తరిమి తన స్నేహితుణ్ణి రక్షించుకున్నాడు.

కొన్ని సంవత్సరాల తర్వాత 'ఎరిక్ షిప్టన్' అనే బ్రిటిషు పర్వతారోహకుడు ఒక 'యేతి జంట' అడుగుజాడలు ఫొటో తీశాడు. అవి నడిచినదారిని చాలామైళ్ళవరకు అతను అనుసరించగలిగాడు. మంచుకొండలో ఒక చిన్న చీలికవచ్చేవరకూ అవి రెండూ ప్రక్కప్రక్కనే నడిచాయి. అక్కడ ఆగి అవతలివైపుకు దూకాయి. ఆ దూకడంకూడా ఎలుగుబంట్లులా నాలుగుకాళ్ళమీద కాకుండా మనిషిలా ఒక్క కాలుమీదనే!

కొంతమంది శాస్త్రజ్ఞులు అప్పటికీ ఆ మంచు మనిషి హిమాలయాల్లో తిరిగే ఏ ఎఱ్ఱ ఎలుగో 'లాంగర్' జాతికి చెందిన కోతో అయివుండవచ్చునని భావించారు. కాని యెఱ్ఱ ఎలుగు బంట్లు రెండు కాళ్ళమీదా కొద్దిదూరంకంటె యెక్కువ నడవలేవు. వాటి అడుగుజాడల్లో గోళ్ళ ముద్రకూడా కన్పించటం మరో విశేషం. 'లాంగర్' కోతులుకూడా నాలుగు కాళ్ళమీద నడుస్తాయి. వాటి శరీరాలు బాగా తేలికైనవీ పాదాలు చాలాచిన్నవీ కావడం చేత అవి మంచుమనిషి అడుగు జాడలంత ముద్రలు వెయ్యలేవు.

"యేతి వేట":

1954 వ సంవత్సరంలో "డెయిలీమెయిల్" మొట్టమొదట 'యేతివేట' ఏర్పాటుచేసింది. వేటగాళ్లు ఈ జంతువుల అడుగుజాడల్ని 'ఫొటో'లు తీశారు. అడుగుజాడల్లో కొన్ని పదమూడంగుళాల పొడవున్నవి. వాళ్ళకు మరో ముఖ్యవిషయంకూడా తెలిసింది. 'యేతి' ఎత్తయిన పర్వత ప్రాంతాలలోనే కాకుండా క్రింది భాగాల్లోకూడా జీవిస్తుంది. వాళ్ళకు మంచుమనిషిమటుకు ప్రత్యక్షంగా కన్పించలేదు

మూడేళ్ళ తర్వాత ఓ అమెరికన్ పర్వతారోహక బృందానికి సంబంధించిన వ్యక్తి

ఒకడు కొత్తగాపడ్డ మంచుమీద 'యేతి' అడుగుజాడల్ని అనుసరించాడు. మంచుమనిషి మామూలు మనిషిలానే నిలబడి ఏటవాలుగా వున్న ఒక మంచు బండమీదగా క్రిందకి దిగినట్టు అతనర్థం చేసుకున్నాడు. ఒకసారి క్రింద పడి మంచులో జారి మళ్ళీ రెండుకాళ్ళమీద నిలబడింది. మరోచోట అది క్రిందపడిపోయిన ఒక చెట్టుమీద కెక్కింది. ఎక్కుతూ పడిపోకుండా వుండటానికి చేతుల్తో కొమ్మలను పట్టుకొని పైకెక్కేసింది. మనిషి కంత దగ్గరగా - అన్నివిషయాల్లో అంత సన్నిహితంగా పోలి వుండీ, మనిషికి తెలియకుండా వందల సంవత్సరాల తరబడి ఆ హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఆ విచిత్రజీవి నివసించడం మహాశ్చర్యకరమైన విషయం.

హిమాలయ ప్రాంతాల్లోని ఒక గ్రామంలో అమెరికన్ పర్వతారోహకులకో విషయం తెల్సింది. గొఱ్ఱెలను కాస్తూవుండగా ఒక కుఱ్ఱవానికి వాడిచెల్లెలికి 'యేతి' కన్పించిందనీ ప్రక్కనేవున్న అరణ్యంలోంచి వచ్చి మళ్ళీ నిశ్శబ్దంగా వెనక్కితిరిగి చెట్లలోకి వెళ్ళిపోయిందని తెలిసింది. ఆ కుఱ్ఱవాడు అది ఏడెనిమిది అడుగుల ఎత్తుంటుందనీ కొంచెం 'గొరిల్లా' లాగే వుంటుందనీ భోగట్టా యిచ్చాడు.

మరొక అమెరికన్ పర్వతారోహకబృందం యీ విషయమై కొత్త ప్రణాళికలు తయారు చేసింది. వేటగాళ్ళు ముందు 'యేతి' జాడలు తీస్తారు. వాళ్ళు తాము దాక్కొని 'యేతి' తిరిగివచ్చేవరకూ దాక్కోవడానికి "మాటు" తయారుచేసుకుంటారు. దానిని పట్టుకోడానికి ఒక రకమైన వలలు వాడవచ్చు. "వలలు" "యేతి" కేవిధమైన హానికలగకుండా కాపాడుతాయి. ఇలా కాకపోతే వాళ్ళు వో కొత్త రకం తుపాకీని వుపయోగించి "యేతి"ని పట్టుకుంటారు. ఆ తుపాకీ పేల్చే తూటాలలో మందులుంటాయి. ఆ మందులు మంచుమనిషిని కొంతసేపటివరకు చైతన్యరహితుణ్ణిచేస్తాయి.

ఆ అరిమెకన్‌లు "యేతి" జాడలు చాలా సులభంగా కనుక్కొన్నారు. నిజానికి రెండు రాత్రులు గడిచేటప్పటికల్లా కొన్ని కుతూహలంతో గాబోలు వాళ్ళ శిబిరాన్ని ముట్టడించాయి. ఆ ముట్టడిలో అవి వంటసామాగ్రి మిగతా వస్తువులూ అన్నిటిని చెల్లాచెదరు చేశాయి. ఆ వస్తువులుచేసిన శబ్దాలువింటూనే ఆ వింత జంతువులన్నీ బెదరి పారిపోయాయి. నిద్రిస్తున్నవాళ్లు లేవకముందే వాటిపలాయనం జరిగిపోయింది. ఆ బృందం టార్చ్‌లు వెలిగించి చూసేసరికి మంచుమనుషులు కనుచూపుమేరలో కన్పించలేదు. మంచులోమటుకు పది అంగుళాల పొడవున అడుగుజాడలు కొన్ని కన్పించాయి. ఆ జాడలు వో శిలావేదికవరకు మాత్రమే వున్నాయి.

మంచుమనిషి నిర్భయత్వం :

సరిగా అదేసమయానికి ఆ బృందంలో ఒకడైన రసెల్ అనే వ్యక్తి అడవిలోని వో సరస్సుకు కొద్దిదూరంలో రాతిమీద కొన్ని తడి జాడల్ని చూశాడు. చేతిలోవున్న 'టార్చ్'ని చుట్టూత్రిప్పగా అతడికి తనకు ఇరవైగజాల దూరంలో నీళ్ళ ప్రవాహంమధ్య రాతిమీద కూర్చున్న ఓ చిన్నసైజు మంచుమనిషి కన్పించాడు. భయపడి అతను అరచిన అరుపుకు చలించకుండా ఆ జంతువు నెమ్మదిగా లేచి

ఖంగారేమీ లేకుండా నెమ్మదిగా చీకట్లోకి జారుకుంది.

మర్నాడు 'రసెల్'కు 'గైడ్'గా పనిచేస్తున్న వ్యక్తి 'రసెల్' మాటువైపుకు యీ యెతిని తరుముదామని ఆ ప్రాంతీయుణ్ణి వెంటపెట్టుకు బయల్దేరాడు. వాళ్ళు నో గంట వేచివున్నాక వాళ్ళకు మంచుమనిషి కన్పించాడు. వాళ్ళు తనవైపు 'టార్చ్"లు ప్రసరిస్తోంటే భయపడి వెనక్కు వెళ్ళడంమాని ఆ జంతువు వాళ్ళిద్దరినీ భయపెడుతూ ముందుకువచ్చింది. అలా నిర్భయంగా మీదకువచ్చే యెతికి భయపడి వాళ్ళు వెనక్కు తిరిగి పిక్కబలం చూపారు.

తర్వాత కొన్ని వారాలపాటు ఆ బృందంలోనివారు వంతుల ప్రకారం రాత్రుళ్ళు ఆ సరస్సుకు దగ్గర్లో మాట్లువేసుకొని "యెతి" కోసం వేచిచూశారు. కాని వారి ఆశలు భగ్నమయ్యాయి. ఋతుపవనాలుమారేలోగా తిరిగి రాలేదు. ఆ వేట తప్పనిసరిగా ఆపివేయవలసి వచ్చింది.

వేటగాళ్ళు మరొక్కసారి నిరుత్సాహం పొందారు. ఒక్క "యెతి"ని కూడా పట్టుకోలేకపోయారు. కాని యీ విచిత్ర జంతువులను గురించి చాలా తెల్సింది.

బ్రిటిషు బృందంవారుకొన్ని యెతి పుఱ్ఱెలను ఫోటో తీయగలిగారు. యీ పుఱ్ఱెలను కొన్నివందల సంవత్సరాలనుండిహిమాలయాలలోని ఒక బౌద్ధ పీఠంలోని 'లామా'లు భద్రపరిచారు. 26 అంగుళాలు చుట్టుకొలతకలిగి యెఱ్ఱటి బిరుసైన జుట్టుతో యీ పుఱ్ఱెలు కప్పబడివున్నాయి. అమెరికనులు ఒక యెతి చేతి ఫోటోను కూడా తమవెంటతీసుకు వచ్చారు. ఆ చెయ్యిచాలా పురాతనమైనది. కాబట్టి శిధిలావస్థలోవున్నా దాని వ్రేళ్ళ పొడవు ఎముకల కలయిక మానవ హస్తం కంటె భిన్నంగావున్నాయి. బొటన వ్రేలు మటుకు మనిషి బొటన వ్రేలులానేవుంది.

ఈ మంచు మనిషి ఆదిమ మానవుడికి చాలా సన్నిహితంగావున్నాడనీ మరే యితర జంతువుకన్నా కూడా "గొరిల్లా' ను ఎక్కువగా పోలివున్నాడనీ ప్రస్తుతం శాస్త్రజ్ఞులు నమ్ముతున్నారు. బహుశ కొంతకాలానికి పరిశోధకులు పర్వత గుహల్లోంచి అ విచిత్ర జీవిని తీసుకు వస్తారేమో? అప్పుడు మనకు యీ చిక్కుప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. చివరికి ఈ మంచు మనిషి మనకింతవరకు తెలియరాని వానరానికీ నరుడికీ మధ్యదశలోని వాడని బయట పడుతుందా?

('రీడర్స్ డైజస్ట్' లో ప్రచురితమైన ఆల్బర్ట్ మైజల్ వ్యాసం ఆధారంగా)

పిన్నం గారడివాడు వింకగ మహా వేణ్వగ్రి మెక్కించు లా
గెన్నన్ మానవజన్మ ముత్తమము నన్నెత్తించి వతిజ్ఞు; న
న్నన్నా ! హానికరంబు సుమ్మిది మహాత్మా ! కాచి యెట్లుండెదో
నిన్నేనమ్మక యున్న వాడజుమి తండ్రీ ! భక్త చింతామణీ

# మా సోషలు సర్వీసు క్యాంపు

సి. వెంకటేశ్వరరావు, III B. Com.

అది డిశంబరు 15వ తేదీ. బాలభానుడు తన అరుణ కిరణాలతో లోకాన్ని భాసింప చేస్తున్నాడు. లేత కిరణాలు ఆకులు సందుల్లోంచి తొంగి తొంగి చూస్తున్నాయి. నిద్రాణమైన లోకము అప్పుడే లేచింది. కాలము 7 గంటల 30 నిముషాలు. పెద్ద అవుటపల్లి గ్రామంలో శ్రమదానం చేయటానికి, ఫాదర్ కొరియకోస్, బాలశౌరయ్య, ప్లానింగు ఫోరం సెక్రటరీ అయిన చంద్రశేఖరరావుగార్ల అధ్వర్యాన, ఫాదర్ల వీడ్కోలులతో, ఉత్సాహంతో, ఆకాంక్షతో, ఆశతో కళాశాల బస్సులో బయలుదేరాము.

మేము 9 గంటలకు పెద్దఅవుటపల్లి చేరుకొన్నాం. ఫాదర్ కల్దిరారో వారి భవనంలో మాకు బస ఏర్పాటుచేసారు. మాసామానంతా గదుల్లో వేసి, అపూర్వమైన ఉత్సాహంతో పలుగులు, పారలు, తట్టలుతీసుకొని ఆవూరిలో కొత్తగా కట్టించబోతున్న కమ్యూనిటి సెంటరుహాలు పునాదులు తీయుటకు బయలుదేరాము. మేము ఆ ప్రదేశముచేరుకొనే సరికి బ్లాకుడవలప్ మెంటు ఆఫీసరు ప్రసాదరావుగారు వచ్చారు. మాతో తీసుకువెళ్ళిన జాతీయ జండాను ప్రసాదరావుగారు ఎగురవేసిరి. జాతీయ జెండాను ఎగురవేసిన తరువాత ఫాదర్ కొరియకోస్, మాతోవచ్చిన కాలేజీ పాతవిద్యార్థి పరంధామయ్యగార్లతో కలసి మేము జాతీయగీతము పాడాము. ప్రసాదరావుగారు స్వాగతోపన్యాసమిస్తూ విద్యార్థులలో జాతీయత, విశాలభావములు, సాంఘిక దృక్పథములు అలవడుటకు ఇటువంటి క్యాంపులు చాలాదోహదం చేస్తవనిచెప్పారు.

తమస్వంత ఖర్చులతో ఇంత దూరమువచ్చి శ్రమదానంచేయుట చాలా గొప్పవిషయమని, ఏ కళాశాల ప్లానింగు ఫోరం విద్యార్థులు ఇంతవరకు ఈ విధంగా చేయలేదని ఇతర కాలేజీ ప్లానింగు ఫోరంలకు యిది ఆదర్శ ప్రాయం గలదని చెప్పారు. వీరు తరువాత కొబ్బరికాయకొట్టి పునాదులు త్రవ్వుట ప్రారంభించిరి. ద్విగుణీకృతమైనఉత్సాహంతో పని ప్రారంభించి అనుకొన్నదానికంటె ఎక్కువ పనినే పూర్తిచేసాం. ఇదే రోజున మాలో కొంతమంది విద్యార్థులు 8 మైళ్ళ దూరము నున్న కొండకు లారీలో వెళ్ళి పెద్ద పెద్ద బండలు తీసుకొనివచ్చారు. ఇలా 3 సార్లు వెళ్ళారు. విశేషించి చెప్పవలసినది మొదటి రోజున జరిగిన మా ఈ రెండు విజయాలు ఇవి మిగతా రోజులపనికి నాందీ ప్రస్తావన అయ్యినది. మాకు అక్కడ జె. వెంకటేశ్వ రావుని లీడరుగా నియమించిరి.

ప్రణాళికలు ఏ విషయానికైన జీవనాడులు వంటివి. ఏ పనినైన ప్రారంభించేముందు ప్రణాళిక అవసరం. అట్టి ప్రణాళిక చక్కటి ఫలితాలు ఇస్తాయి. కనుక మా ప్రతి రోజూ కార్యక్రమ ప్రణాళిక ఇక్కడ వివరిస్తున్నాను.

మేము ప్రొద్దున్నే ఆరుగంటలకు లేచే వాళ్లం. 6 గంటల 30 నిముషాలకు మా ఆయుధాలతో పనికి బయలుదేరి వెళ్ళేవాళ్లం. 8 గంటలకు పని ఆపి ప్రొద్దుట ఫలహారం తీసుకొనేవాళ్లం. తరువాత 8 గంటల 30 నిముషాలకు పని ప్రారంభించి 11 గంటల 45 నిముషములవరకు పనిచేసి 12 గంటలకు భోజనము చేసేవాళ్లం. 2 గంటల వరకు విశ్రాంతి. 2 గంటలనుంచి 3 గంటల 30 నిముషాలవరకు పనిచేసి మధ్యాహ్నపు ఫలహారం తీసుకొనే వాళ్లం. తరువాత పని ప్రారంభించి 4 గంటల 30 నిముషాలవరకు పనిచేసి ఆటలు ఆడేవాళ్లం ఇది ఫాదర్ కొరియకోస్‌గారు రూపొందించిన ప్రణాళిక. ఒక ప్రణాళిక తయారు చేసామంటే, దానిని సక్రమంగా నిర్వర్తిస్తేనే ఆ ప్రణాళికకు గౌరవము, విలువఉంటవి. మేము ఫాదర్ కొరియకోస్ తయారుచేసిన ప్రణాళికను సక్రమంగా నిర్వర్తించేవాళ్లం.

కమ్యూనిటి సెంటరుహాలు పునాదులుతీసిన తరువాత ఆ వూరి చెరువుప్రక్కన రోడ్డువేయటము మేమువెళ్లిన రెండవరోజునుంచి ప్రారంభించాము. మొదట మేము రోడ్డువేయవలసిన ప్రాంతాన్ని కొన్ని భాగములుగా విభజించేవారు. మా అందరిని ఐదు జట్లుగా విభజించి ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క జట్టుని నియమించేవారు. గుర్తులు వేయటము, రోడ్డువేయవలసిన ప్రాంతాన్ని భాగాలుగా విభజించటము బాల శౌరయ్య మా ప్లానింగ్ ఫోరం శక్రటరీ అయిన చంద్రశేఖరరావు గార్లు చూసుకొనేవారు. ఫాదర్ కొరియకోస్ మాతోనే పనిచేసేవారు.

మేము వెళ్లిన మూడవరోజున డైరెక్టరుగారైన ఫాదర్ బాలయ్య వచ్చారు. మాతో పాటు 2 గంటలు పనిచేసారు. వారు మాపనిని ఎంతో అభినందించి మమ్మల్ని ఉత్సాహ పరిచేవారు. మేము మధ్యాహ్న సమయమున వలయాకారంగ చెట్లక్రింద కూర్చొని ఫలహారం తీసుకొనేవాళ్లం. మాలో కొంతమంది భోజనసమయమున వడ్డించేవారు. ఏ పనిలో

అయిన మేము ఆత్మీయులుగా, ఆప్తులుగా, మిత్రులుగా వ్యవహరించే వాళ్ళము. ఇట్లు అన్యోన్య సహకారంతో మూడు రోజులు గడిపాము.

మాలో కొంతమంది ఆటస్థలములు మొదటి రోజుననే తయారుచేసిరి. వాలీబాల్, బాడ్మింటన్, కబాడీ కోర్టులు మా ప్రత్యేక ఆటస్థలములు. ఆఖరిరోజున ఆటల పందెములు పెట్టుకొన్నాము. ఏ విషయములోనైనా పోటీపెట్టిన యెడల మానవుడు పోటీ గెలుపొందుటకు తన శాయశక్తులా కృషిచేస్తాడు. జయాపజయములు తరువాత విషయము. ఆటల పోటీలలో వాలీబాల్ తాతాచారి, బాడ్మింటన్‌లో బాల శౌరయ్యగార్ల పార్టీలు గెలుపొందినవి.

నాల్గవరోజు సోమవారంనాడు ఫాదర్ మత్తయాస్, ఫాదర్ ఫ్రాన్సిస్, ఫాదరు మిరండా, బ్రదర్సు, సాయంకాలపు వేళకు వచ్చారు. ఆ సమయములో మేము ఫలహారం చేస్తున్నాము. మాతోపాటు వారుకూడా టిఫిను తీసుకొని మేము కొంతవరకు పూర్తి చేసిన రోడ్డును, కమ్యూనిటి సెంటరుహాలు పునాదులను చూపారు. అవిచూసిన తరువాత వారితోపాటు వచ్చిన ఇంగ్లీషు లెక్చరరు పురుషోత్తంగారు ఫోటోలు తీసారు. వారు మేము చేసిన పనిని మెచ్చుకొని, కొంతసేపు మాట్లాడి ఆ రోజుననే వెళ్ళిపోయారు, ఆ రోజుననే మేము అన్ని రోజులకంటె ఎక్కువ భాగపు రోడ్డును పూర్తి చేసాము.

ప్రతి పౌరునికి క్రమశిక్షణ అత్యవసరము. క్రమశిక్షణఉంటే మానవుడు ఏ పనైనా చేయగలడు. క్రమశిక్షణ లేనిదే ఎంతటి గొప్పవాడైన ఏ విషయానికి అనర్హుడే విద్యార్థులకు ముఖ్యంగా ఇదిచాలా అవసరము. మేము అక్కడ చాలా క్రమశిక్షణతో మెలిగేవాళ్ళం. దీనికికారణం, మా ప్లానింగ్ ఫోరం, రూపొందించిన క్యాంపు ప్రణాళికే కారణం.

అది ఐదవరోజు మంగళవారం. ఆ రోజు మాక్యాంపు రోజు లన్నిటికంటె ముఖ్య దినంగా పరిగణింపబడుతుంది. మాలో అందరు గ్రామప్రజలను కలుసు కొనుటకు ఉత్సాహాన్ని చూపించారు. మేము ఆరోజున గ్రామమంతా రాత్రికి లయోలాకళాశాల విద్యార్థుల సభ ఉన్నదని, ప్రజలంతా ఆ సభకువిచ్చేసి ఆ సభ జయప్రదమొనర్చమని మైకుద్వారా ప్రకటించాము.

ఒక్కొక్క విద్యార్థిలో ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకత వృద్ధిచేసుకొన్ననాడే అతడు వృద్ధిలోకి రాగలుగుతాడు. ఆ ప్రత్యేకత కొన్నిసమయాలలో బయటపడుతుంది. మాలో ఒక్కొక్కరు తలకొకదానిలో సిద్ధహస్తులు. ఆ రోజున 4 గంటల 30 నిముషములుకు మా దైనందిన కార్యక్రమము పూర్తి చేసుకొని సభలో వివిధ కార్యక్రమములకు ప్రణాళికను రూపొందించాము.

ఆ రాత్రి 8 గంటల 30 నిమిషాలకు సభను ప్రారంభించాము. ఫాదరు కల్దిరారో అధ్యక్షులుగాను, బాలశౌరయ్యగారు ప్రారంభోపన్యాసకులుగాను ఉండిరి. బాలశౌరయ్యగారు ప్రారంభోపన్యాస మిచ్చిన తరువాత వివిధ రకముల కార్యక్రమములు ప్రారంభమయినది.

మొదట శుభలేఖలను హాస్యపూర్వకంగా వున్నదానిని ఒకవిద్యార్థి చదివాడు. భారత దేశ ప్రణాళికలు జయప్రదమవుటకు పొదుపు చాల అవసరం. దేశప్రణాళికలకేకాదు, మానవజీవిత మనుగడకుకూడా చాలా అవు సరం. దేశ సౌభాగ్యము దేశప్రజలమీద ఆధారపడి వున్నది. ముఖ్యముగా భారత దేశౌన్నత్యము గ్రామీణప్రజలమీద ఆధార పడివున్నది. కనుక భారతదేశంలో పొదుపు ఉద్యమావశ్యకత ముఖ్యంగా గ్రామీణ ప్రజ లలో ఎంత అవసరమో మా ప్లానింగ్ఫోరం శక్రటరీ అయిన చంద్రశేఖరరావు వివరించి చెప్పాడు. తరువాత మాలో అందరికంటె చిన్నవాడైన నరేంద్రప్రసాదు ప్రోమెసరీ నోటు అనే హాస్యరసమయమైన నోటును చదివారు. విద్య ప్రతిమానవునికి అవసరం. అది మానవుని ఉచ్చస్థితిలోనికి తీసుకువెళ్ళగలదు. మనదేశంలోచాలమంది విద్యాహీనులున్నారు, అట్టివారికి వయోజనవిద్య చాలా అవుసరం. వయోజనవిద్య దాని సత్ఫలితాలనుగురించి, మేము వారిగ్రామములోశ్రమదానముచేయుట గురించి నేను ప్రసంగించాను. తరువాత వివిధరకముల ప్రదర్శనములు జరిగినవి. నేటి బాలురు రేపటి పౌరులు. బాలలను బాల్యదశ నుండి చక్కటి విద్యతో పెంచిన యెడల భారతదేశానికి పనికివస్తారు. అట్టి గ్రామీణ బాలలో విజ్ఞానం ఎంత ఉన్నదో అని ఒక పోటీ ఏర్పాటుచేసాము. దానిలో బెర్నాడ్షా నికేలమ్మ ప్రథమ ద్వితీయ స్థానములు పొందారు. వారిద్దరకు బహుమానంలు ఫాదర్ కల్దిరారో గారిద్వారా ఇప్పించాము. మా సోషలు సర్వీసు లీడరు వెంకటేశ్వరరావుతో కలసి జానపద గీతంపాడాము. ఆ రోజు సభ మాకు మరురాని మరిపింపుచేయని అనుభవము.

ఆఖరిరోజు బుధవారంనాడు ఫాదరు జోజయ్యగారు వచ్చారు. కొన్ని కొన్ని సంఘటనలను మానవుని జీవితంలో మరుపురాని విగా నిల్చిపోతని. అవి చెడ్డవికావచ్చు. మంచివికావచ్చు. వాటి గుర్తులు మాయని మచ్చలుగా ఉండిపోతవి ఆ అదృష్టముమాలో ఒక అతనికి దక్కింది. అతనిపేరు పట్టాభి రామన్. అతని కాలుమీద పలుగుపడి పెద్ద గాయమయినది. మా అందరిలోకి మా సోషలు సర్వీసు లీడరు అయిన వెంకటేశ్వరరావును చక్కగా పనిచేసినందుకు అందరు మెచ్చుకొన్నారు. ఆ రోజున అందరము భోజనము చేసి, మాకు బస ఏర్పాటుచేసిన ఫాదరు కల్దిరారోకు వీడ్కోలుచెప్పి, ఫాదరు జోజయ్య, ఫాదరుకొరియకోస్, మా ప్లానింగు ఫోరం జాయింటు సెక్రటరీ అయిన సంజీవ రెడ్డిగార్లతో కలసి విజయవాడ తిరిగివచ్చాం. మా ప్లానింగు ఫోరం సెక్రటరీ ఆచంట చంద్ర శేఖరరావు అహ్వానంపై మేమందరం "తండ్రులు కొడుకులు" సినిమాను చూచి ఆనందించాం.

ఈ క్యాంపు మా కళాశాల జీవితంలో విజ్ఞానయుతంగాను, వినోదాత్మకంగాను మరువరానిదిగా భావించుతున్నాము. విద్యార్థి

ఇప్పుడు విద్యార్థిగానే ఉండడు. జీవితంలో అతడు ఎన్నో నేర్చుకొనవలసి యున్నది. విద్య అనేది పుస్తకములలో ఉన్నదే కాదు, వివిధ రకములైన వాటిని నేర్చుకొనుట విద్యగా పరిగణింపబడుతున్నది. కనుక ఈ క్యాంపు మాకు జీవితంలో ఒక చక్కని అనుభవము అనుకుంటున్నాము. మేము ఆశతో, భవిష్యత్తు మీద దృఢమైన, అచంచలమైన నమ్మకంతో పడలని విశ్వాసంతో క్యాంపుకు బయలుదేరి వెళ్ళాము. మేము అనుకున్నదానికంటే ఎక్కువ పనినే పూర్తిచేశాము. విశేషించి చెప్పవలసినదేమిటంటే మా మధ్య ఉండేటు వంటి సహకారం, సౌభ్రాత్రం అనిర్వచనీయములు ఇటువంటి క్యాంపులు వాటికి దోహదం చేస్తాయని వేరే చెప్పనవసరం లేదు. ఈ క్యాంపు వచ్చేసంవత్సరపు ప్లానింగు ఫోరం. సోషలుసర్వీసు విద్యార్థులకు ఆదర్శ ప్రాయం కాగలదని ఆశిస్తున్నాం!

గూటం బిచ్చుకకందు వెల్లపు డనుంగుందల్లి ధ్యానించుచున్
ద్రోటి న్విచ్చు నదేమి తెచ్చినను సంతోషంబు విశ్వాసమున్
బాటిల్లంగను; నట్లు నీయెడల మద్భావంబు గావింప ని
ష్కాటిల్యాత్మతగొల్తు నిన్నుదయ మీశా! భక్త చింతామణీ!

తెలివిన్, వీనిని వాడు కొమ్మనుచు బ్రీతిన్నీవు నా కిచ్చు వ
స్తుల నే నిద్దుర వోవుచు న్మరల నిచ్చోనీకు నర్పించితిన్,
వెల హెచ్చైనవి పాడుచేసితని వాని న్నీవె కైకొందో ? వ
త్సలతయు వెండిన్ బాగుచేసి యిడుదో సద్భక్త చింతామణీ!

1962